/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
మంగళవారం
20-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 165
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాఢ మాసం, మంగళవారం, తిథి : విదియ మ.01.07 వరకు, నక్షత్రం: పునర్వసు, సా : 10.36 వరకు, వర్జ్యం: ఉ.07.31-09.18 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.23-09.15 వరకు, రాహుకాలం: మ.03.33-05.11 వరకు



## ఉక్రెయిన్‌కు భారీ స్ట్రోక్

రష్యా అధ్యక్షుడికి తిక్క రేగింది..

భారీ క్షిపణులతో దాడి..

1000 మంది ఉక్రెయిన్ బలగాలను బలిగొంది

2



# 175 సీట్లే లక్ష్యం

## రాబోయే ఏడు నెలలు చాలా కీలకం





'భవిష్యత్‌కు గ్యారెంటీ'పై బస్సు యాత్ర ప్రారంభం

గెలుపు లక్ష్యంగా కార్యక్షేత్రంలోకి దిగాలి

సైకో పాలనపై ప్రజల్లో ప్రచారం చేయాలి

భవిష్యత్ తరాల కోసం మనమంతా పని చేయాలి

రాష్ట్రంలో గంజాయి బ్యాచ్ దుర్మార్గాలు

బాపట్ల బాలుడి హత్యే ఇందుకు నిదర్శనం

సొంత పార్టీ ఎంపికే రక్షణ లేదు

సీఎం జగన్‌వి పచ్చి అబద్దాలు

పార్టీ సమావేశంలో చంద్రబాబు నాయుడు

**గుంటూరు, జూన్ 19 (మనం న్యూస్):** రాబోయే ఏడు నెలలు చాలా కీలమైనవని, నేతలందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. గెలుపు లక్ష్యంగా కార్యక్షేత్రంలో చురుకుగా పనిచేయాలన్నారు. 175కి 175 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేయాలన్నారు. రాష్ట్రం కోసం, రాబోయే తరాల మహత్తర భవిష్యత్తు కోసం మన మందరం పనిచేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నేతృత్వంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. మహానాడులో ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టో 'భవిష్యత్‌కు గ్యారెంటీ'పై బస్సు యాత్ర, ప్రచార కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. 'మనస్సాక్షి లేని సైకో జగన్ రెడ్డి నాలుగేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. ఇంతటి అవినీతి, నేరస్థుల పాలన నా రాజకీయ జీవితంలో చూడలేదు. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ..మిగతా 2లో

## పోటెత్తిన వరదలు

### వరదలతో సిక్కిం అతలాకుతలం

ఇక్కట్లు పాలవుతున్న పర్యాటకులు

మరో 300 మంది పర్యటకులను రక్షించిన అధికారులు

న్యూఢిల్లీ, జూన్ 19 : కుంభవృష్టిగా కురుస్తున్న వర్షంతో సిక్కిం అతలాకుతలమవుతోంది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భారీగా వరదలు పోటెత్తాయి. ఈ వరదల్లో సుమారు 3,500 మంది పర్యాటకులు ఉత్తర సిక్కిం జిల్లాలో చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. వారిలో దేశీయ పర్యాటకులతోపాటు విదేశీయులు కూడా ఉన్నారు. గురువారం నుంచి ఉత్తర సిక్కింలోని మంగాన్ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న విషయం తెలిసిందే. దీంతో పెంగాంగ్ సప్లయ్ ఖోలా వద్ద మంగాన్ జిల్లా కేంద్రం నుంచి చుంగ్‌థాంగ్ వెళ్లే రోడ్డును వరద ..మిగతా 2లో

## వెంకన్నకు అపచారం చేస్తే.. పుట్టగతులు ఉండవు

శ్రీవాణి ట్రస్ట్ డబ్బుల గోల్‌మాల్

డబ్బులకు రశీదులు ఇవ్వడం లేదు: బాబు

2



## ముగిసిన గవర్నర్ పాలన

370 ఆర్టికల్ రద్దు తరవాత

కుదుట పడ్డ పరిస్థితి

ప్రజాస్వామ్య పునరుద్ధరణ

జరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు

చేయాలని డిమాండ్

2



## ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక శ్రద్ధ

ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టుల పూర్తిపై దృష్టి పెట్టాలి

ప్రతి 15 రోజులకోసారి ప్రగతి పనులపై సమీక్షించాలి

వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సీఎం జగన్ ఆదేశం

జలవనరుల శాఖపై సీఎం జగన్ సమీక్ష



**అమరావతి, జూన్ 19 (మనం న్యూస్) :** ప్రభుత్వం ప్రాధాన్యతగా నిర్దేశించుకున్న ప్రాజెక్టుల పూర్తి ప్రత్యేక దృష్టిపెట్టాలని సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి 15 రోజులకోసారి పనుల ప్రగతిని సమీక్షించుకోవాలని సూచించారు. ఈమేరకు కార్యాచరణ చేసుకుని వేగంగా వాటిని పూర్తిచేయాలన్నారు. సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ ..మిగతా 2లో

## ఉపాధ్యాయులకు బోధనేతర పనులు చెప్పం



విద్యావ్యవస్థలో మార్పులపై సంఘాలతో చర్చించాం

మంత్రి బొత్స వెల్లడి

జగనన్న ఆణిముత్యాలకు వేదికను సిద్ధం

ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి బొత్స, అధికారులు

**విజయవాడ, జూన్ 19 (మనం న్యూస్):** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు బోధన తప్ప మరో పని చెప్పబోమని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. అలాగే ఉపాధ్యాయ సంఘాలతో చర్యల తర్వాత ఆయన పలు విషయాల గురించి తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించామని.. ప్రభుత్వ ..మిగతా 2లో



## చెన్నైని ముంచెత్తిన భారీ వర్షం

ఎండవేడిమి నుంచి

ప్రజలకు ఉపశమనం

భారీ వర్షంతో స్కూళ్లకు

సెలవు ప్రకటన

విమాన రాకపోకలకు

తీవ్ర అంతరాయం

2



## బాబు స్క్రిప్ట్ మేరకే పవన్ స్పీచ్

రాజకీయాలకు పనికిరాని వ్యక్తి పవన్

శ్రీవాణి ట్రస్ట్‌పై విమర్శలు తగవు

మంత్రి అంబటి విమర్శలు

**అమరావతి, జూన్ 19 (మనం న్యూస్):** పవన్ కళ్యాణ్ స్పీచ్ మొత్తం చంద్రబాబు నాయుడు ఇచ్చిన స్క్రిప్ట్ అని మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. పవన్ కళ్యాణ్ చేసే ఉడత ఊపులకు భయపడేది వైఎస్ఆర్ సీపీ కాదని అన్నారు. ఎవరికో ..మిగతా 2లో

## దమ్ముంటే నాపై పోటీ చేసి గెలువు




పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో జీరో

రానున్న ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేడు

అవినీతి ఆరోపణలు పూర్తిగా నిరాధారం

అంత డబ్బే ఉంటే పవన్ కళ్యాణ్‌ను కొనేసేవాడిని

పవన్ విమర్శలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే

వివరాలు... 5లో



## పది నెలలు ఓపిక పడితే.. మనదే సర్కారు

టీడీపీ అధికారంలోకి వస్తే మేమే ఇల్లు కట్టించి ఇస్తాం : నారా లోకేశ్

**వెంకటగిరి, జూన్ 19 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రజలు మరో పది నెలలు ఓపిక పడితే ఏపీలో టీడీపీ సర్కారు వస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. తిరుపతి జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గంలో నారా లోకేశ్ పాదయాత్ర కొనసాగుతోంది. పాదయాత్రలో భాగంగా అఖిల వలస గ్రామంలో లోకేశ్ రచ్చబండ ..మిగతా 2లో

**మంచిమాట**

కేవలం ఊహలతోనే కాలాన్ని గడిపితే ప్రయోజనం ఉండదు. నారు పోసినంత మాత్రాన పంట పండదు కదా.

**శుభోదయం**

## ముగిసిన గవర్నర్ పాలన

శ్రీనగర్, జూన్ 19 : జమ్మూ కశ్మీరులో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత గవర్నర్ పాలనలో ఐదేళ్లు పూర్తయ్యింది. ప్రజా ప్రభుత్వం లేకుండా సోమవారంతో ఐదేళ్లు పూర్తయిన జమ్మూ కశ్మీరులో వెంటనే ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. 2019 ఆగస్టు 15న జమ్మూ కశ్మీరుకు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. రాష్ట్రాన్ని జమ్మూ కశ్మీరు, లడఖ్‌లను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. సంకీర్ణ ప్రభుత్వానికి బిజెపి మద్దతును ఉపసంహరించుకోవడంతో పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తి 2018 జూన్ 19న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. జమ్మూ కశ్మీరు మొదలైన చోటే భారత్‌లో ప్రజాస్వామ్యం అంతమైందని నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఓమర్ అబ్దుల్లా వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. ప్రజాస్వామ్యం తమ రక్తనాళాలలో ఉందని, అది తమ సంస్కృతని ఆయన పేర్కొన్నారు. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి లాంటిది, భారత్ ప్రజాస్వామ్యానికి ఆలయం వంటి మాటలన్నీ గొప్పగా ఉంటాయని, అంతర్జాతీయ సమాజం చీత్కరించుకుంటోందని ఆయన పేర్కొన్నారు. నేటితో జమ్మూ కశ్మీరు 5 ఏళ్ల కేంద్ర పాలనను పూర్తి చేసుకుందని, జమ్మూ కశ్మీరు మొదలైన చోట ప్రజాస్వామ్యం అంతమైందని ఆయన ట్వీట్ చేశారు. ఇలా ఉంగా బిజెపితో సహా వివిధ రాజకీయ పార్టీలు జమ్మూ కశ్మీరులో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఎన్నికల కమిషన్ వెంటనే ఎన్నికల తేదీలను ప్రకటించాలని అవి డిమాంవ చేశాయి. 2014లో చివరిసారి జమ్మూ కశ్మీరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.

## చెన్నైని ముంచెత్తిన భారీ వర్షం

చెన్నై, జూన్ 19 : తమిళనాడు రాజధాని చెన్నైని భారీ వర్షం ముంచెత్తింది. దీంతో గతకొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నగర వాసులకు ఉపశమనం లభించినట్లయింది. చెన్నై, కాంచీపురం, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు తోపాటు రాజధాని పరిసరాల్లోనీ తీర ప్రాంతాల్లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు వాన దంచికొట్టింది. చైన్నైలోని మీనంబాక్కంలో ఉదయం 5.30 గంటల వరకు 13.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో పలు ప్రాంతాల్లో భారీగా వరద నీరు భారీగా నిలిచిపోయింది. వాహనాలు, ప్రజల రాకపోకలకు తీవ్ర అంత రాయం ఏర్పడింది. సోమవారం మధ్యాహ్నం వరకు ఓ మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో చెన్నైతోపాటు చుట్టుపక్కల జిల్లాల్లో ప్రభుత్వం స్కూళ్లకు సెలవు ప్రకటించింది. కాగా, భారీ వర్షాల కారణంగా విమాన రాకపోకలకు అంతరాయం కలిగింది. చెన్నై నుంచి బయల్దేరాల్సిన 12కుపైగా అంతర్జాతీయ విమనాలకు ఆలస్యమయింది. చెన్న పట్నానికి రావాల్సిన ఆరు విమానాలను బెంగళూరుకు దారి మళ్లించారు. అయితే ఈ నెల 21 వరకు చెన్నై, దాని చుట్టుపక్కల ఉన్న జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

## పోటెత్తిన వరదలు

(మొదటిపేజీ తరువాయి)

ముంచెత్తింది. దీనివల్ల రోడ్డు కోతకు గురవడంతో పాటు కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడటంతో లెచెన్, లచుంగ్ ప్రాంతాల్లో ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యటకులు అక్కడి హోటళ్లలోనే చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు. దీంతో పర్యటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిక్కిం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే 1500 మంది పర్యటకులను వరద ప్రభావిత ప్రాంతం నుంచి తరలించారు. తాజాగా ఉత్తర సిక్కిం జిల్లాలోని లాచెన్, లాచుంగ్ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన 300 మంది పర్యటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. వారికి భోజన, వైద్య సదుపాయాలను అందిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## రష్యా అధ్యక్షుడికి తిక్క రేగింది..

ఉక్రెయిన్, జూన్ 19 : రష్యా ఆధీనంలో ఉన్న డొనెటస్క్‌లో పదే పదే దాడులు చేసి రెచ్చగొట్టినందుకు రష్యా కోపంతో భారీ క్షిపణులతో విచక్షణారహితంగా దాడి చేసి 1000 మంది ఉక్రెయిన్ బలగాలను బలిగొంది. ఈ మేరకు రష్యా రక్షణ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతాలను ఒక్కొక్కటిగా తిరిగి స్వాధీనం చేసుకునే పనిలో ఉన్న ఉక్రెయిన్‌కు భారీ స్ట్రోక్ ఇచ్చింది పుతిన్ సైన్యం. కొద్దిరోజుల క్రితం రష్యా స్వాధీనం చేసుకున్న డొనెటస్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ సాయుధులు కనీసం 35 సార్లు దాడులు చేశారు. దీంతో విసుగు చెందిన రష్యా బలగాలు భారీ మిసైళ్ళతో విరుచుకుపడి ఉక్రెయిన్ బలగాలపై దాడి చేసింది. ఈ భారీ విధ్వంసంలో కనీసం 1000 మంది ఉక్రెయిన్ సైన్యం నాశనమై ఉంటుందని అంచనా వేస్తున్నారు. గత కొంత కాలంగా క్యివ్ సైన్యం డొనెటస్క్‌లోని జనావాసాల మీద దాడులు చేస్తూ వాటిని రష్యా చేసిందని ఆరోపించే ప్రయత్నం చేస్తోందని, అందుకే వారికి బుద్ధి చెప్పాలన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతోంది రష్యా రక్షణ శాఖ. ఈ ప్రమాదంలో ఒకేరోజు భారీగా ప్రాణ నష్టం జరిగిందని ఉక్రెయిన్ వర్గాలు కూడా ప్రకటించాయి.

## గీతా ప్రెస్‌కు గాంధీ శాంతి బహుమతి

- నిర్ణయాన్ని తప్పు పట్టిన జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ, జూన్ 19 : గోరఖ్‌పూర్‌కు చెందిన గీతా ప్రెస్‌కు గాంధీ శాంతి బహుమతి 2021ని ప్రకటించడం పట్ల మోదీ సర్కార్ లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ప్రధాని మోదీ సారథ్యంలోని జ్యూరీ ప్రతిష్టాత్మక అవార్డుకు గీతా ప్రెస్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ అవార్డుకు గీతా ప్రెస్‌ను ఎంపిక చేయడం అపహాస్యమని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. గీతా ప్రెస్‌కు గాంధీ శాంతి బహుమతిని ఇవ్వడం సావర్కర్, గాడ్సేలను సన్మానించడంలా ఉంటుందని ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. అక్షయ ముకుల్ అనే రచయిత గీతా ప్రెస్..ిహిందూ భారత నిర్మాణం పేరుతో బయోగ్రఫీ రాశారని, ఈ పుస్తకం మహాత్మా గాంధీతో ముకుల్‌కు ఉన్న విభేదాల గురించి ప్రస్తావిస్తుందని జైరాం రమేష్ చెప్పుకొచ్చారు. ఇక ప్రపంచంలో అతిపెద్ద పబ్లిషర్స్‌లో గీతా ప్రెస్ ఒకటని, ఈ ప్రచురణ సంస్థ 14 భాషల్లో 41.7 కోట్ల పుస్తకాలను ప్రచురించిందని, 16.21 కోట్ల భగవద్గీత కాపీలను ప్రచురించిందని ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రజల్లో సామాజిక, సాంస్కృతిక వికాసానికి గత శతాబ్ద కాలంగా విశేష సేవలందిస్తోన్న గీతా ప్రెస్ ప్రతిష్టాత్మక గాంధీ శాంతి బహుమతి 2021కి ఎంపిక కావడం విశేషమని ప్రధాని మోదీ పేర్కొన్నారు

## 175 సీట్లే లక్ష్యం



(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికే ప్రజల్లోకి తీసుకెళ్లాం. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నాయకులుగా మన బాధ్యత మనపై ఉందని బాబు అన్నారు. ఆవిర్భావం నుంచి టీడీపీ కార్యకర్త ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటున్నాడు. నేను విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి మిగులు విద్యుత్ సాధిస్తే జగన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపుతున్నాడు. కరెంటు చార్జీలు పెంచకుండా ఉత్పత్తి ఖర్చు తగ్గించాం. జగన్ రెడ్డి నాలుగేళ్లలో 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచాడు. మార్కెట్లో యూనిట్ రూ.10 పెట్టి కరెంటు కొంటున్నారు. మీటర్ల నుంచి సోలార్ ప్లాంట్ల వరకూ అంతా అవినీతే అంటూ చంద్రబాబు మండిపడ్డారు. 'ధరలు పెరిగి ఆదాయం తగ్గడానికి అసమర్థ ముఖ్యమంత్రే కారణం. దీపం పథకంతో నాడు సిలిండర్లు ఇస్తే నేడు జగన్ వంట గ్యాస్ ధరలు పెంచేశారు. భూముల ధరలు ఇంతలా పతనం కావడానికి జగన్ రెడ్డి కారణం కాదా? రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి దోచుకుతింటున్నారు. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టించి అవినీతికి పాల్పడుతున్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఎవరూ స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు చేస్తున్నారు. మహిళలు ప్రజా సమస్యలపై మాట్లాడితే వ్యక్తిగత విమర్శలకూ వెనకాడటంలేదు. మద్యపాన నిషేధం పేరుతో మాయమాటలు చెప్పి జే బ్రాండ్స్ తెచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గుడివాడలో టిడ్కో ఇళ్లు తానే కట్టించానని జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. నివాస యోగ్యమైన ఇళ్లను నేను కట్టిస్తే జగన్ రెడ్డి సెంటు భూమిలో ఇల్లు పేరుతో మోసం చేస్తున్నాడు. గంజాయి పెరిగిపోయిందని ఢిల్లీకి వెళ్లి మనం చెబితే మన కార్యాలయంపై దాడి చేశారు. ప్రతిపక్ష కార్యాలయాలు, అధ్యక్షుడిపై దాడులు చేస్తే భయపడతారని భావించారని చంద్రబాబు పేర్కొన్నారు. అక్కను ఏడిపిస్తున్నారని ప్రశ్నించినందుకు గంజాయి తాగిన వెధవలు నోట్లో గుడ్డలు కుక్కి పెట్రోల్ పోసి బాలుడిని తగలబెట్టేశారు. అలాంటి గంజాయి బ్యాచ్‌ను పెంచి పోషించింది ఈ జగన్ రెడ్డి కాదా? జగన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా చేసే అర్హత ఉందా? రాష్ట్రంలో ఎక్కడ చూసిన బ్లేడ్ బ్యాచ్, గన్ కల్చర్ చెలరేగిపోతున్నారు. రూ.40వేల కోట్ల ఆస్తులను గన్ చూపించి బెదిరించి లాక్కున్నారు. విశాఖలో వైసీపీ ఎంపీ కుటుంబాన్ని ఇంట్లో గృహ నిర్బంధం చేసి డబ్బులు ఇవ్వమని గంజాయి తాగుతూ హింసించారని ఎంపీ కొడుకు స్వయంగా చెప్పారు. వైజాగ్ లో గంజాయి బ్యాచ్ ఆగడాలు తట్టుకోలేక ఆ ఎంపీ హైదరాబాద్‌కు వెళ్లిపోతున్నారంటే జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు? సత్యసాయి జిల్లాలో రూ.12 కోట్ల ఆస్తి బలవంతంగా కబ్జా చేసి రాయించుకుంటే ఎవరూ సాయం చేయక ఆత్మహత్య చేసుకున్నారు. మచిలీపట్నంలో ఆవుల సతీష్ అనే వైకాపా నాయకుడు అమ్మాయికి మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేశాడు. ఊరుకో వైసీపీ సైకో తయారయ్యాడు. అందుకే మనం ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చామని టీడీపీ అధినేత తెలిపారు.

మద్యంలో జగన్ బ్రాండ్లు వచ్చాయన్నారు. రాబోయే రోజుల్లో కూడా తాగుడును కూడా తాకట్టు పెట్టేసిన చరిత్ర జగనుదిని యెద్దేవా చేశారు. గేటెడ్ కమ్యూనిటీల తరహాలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. టిడ్కో ఇళ్లను టీడీపీ కడితే.. వైఎస్ బొమ్మ పెట్టారని అన్నారు. ఎవడికో పుట్టిన బిడ్డను తనకే పుట్టారని చెప్పుకునే దరిద్రుడు జగన్ అంటూ దుయ్యబట్టారు. ఏపీలో ఎవ్వరూ స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితే లేదన్నారు. ఆడవాళ్లు రాజకీయాల్లో యాక్టీవ్‌గా ఉంటే కించపరుస్తూ వేధిస్తున్నారన్నారు. పార్టీ కార్యాలయంపై దాడి చేస్తే భయపడతామనుకున్నారని.. కానీ టీడీపీ భయపడేదే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## వెంకన్నకు అపచారం చేస్తే.. పుట్టగతులు ఉండవు

అమరావతి, జూన్ 19 (మనం న్యూస్): తిరుమల శ్రీవాణి ట్రస్టుపై టీడీపీ అధినేత చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమల వెంకన్నకు అపచారం తలపెడుతున్నారన్నారు. శ్రీవాణి ట్రస్టు నిర్వహించేది ఎవరని ప్రశ్నించారు. శ్రీవాణి టిక్కెట్లకు రషీదులు ఇవ్వడం లేదన్నారు. రిసీట్లు లేకుండా తీసుకుంటున్న డబ్బులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. వెంకన్నకు అపచారం చేస్తే.. పుట్టగతులు ఉండవన్నారు. వెంకన్న జోలికి వస్తే వచ్చే జన్మలో కాదు.. ఈ జన్మలోనే శిక్ష పడుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏదో బటన్ నొక్కుతానంటోందన్నారు. బటన్ నొక్కే వ్యవస్థని తెచ్చిందే టీడీపీ అని చంద్రబాబు అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రకటించాక జగన్‌కు ఏం చేయాలో తెలియడం లేదన్నారు. మళ్లీ వైసీపీ గెలవకూడదన్నారు. మళ్లీ వైసీపీ గెలిస్తే గౌరవం ఉన్న వాడెవ్వడూ ఏపీలో ఉండబోడన్నారు. ఏ పోలీస్ గోడ దూకుతాడో.. ఏ వైసీపీ గుండా ఇంట్లోకి వస్తాడోనని భయపడుతూ ఉండాలన్నారు. టీడీపీది ఒరిజినాల్టీతో ఉండే పార్టీ అని.. వైసీపీది అతుకుల బొంత అని చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో అవినీతి, అసమర్థ, నేరస్తుల పాలన ఉందని టీడీపీ అధినేత తెలిపారు.

# ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక శ్రద్ధ

(మొదటిపేజీ తరువాయి)

ప్రాజెక్టులపై సీఎం వైయస్ జగన్ సమీక్ష నిర్వహించారు. వెలగొండ, వంశధార, అవుకు సహా పలు ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో పరిస్థితులను సీఎం సమీక్షించారు. ఈ ప్రాజెక్టుల ప్రగతిని ముఖ్యమంత్రికి అధికారులు నివేదించారు.

సకాలంలో సాగునీరు.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు క్యాలెండర్ ప్రకారం రైతులకు సాగునీరు విడుదలచేస్తున్నామని తెలిపిన అధికారులు. ఇప్పటికే గోదావరి, కృష్ణాడెల్టా, తోటపల్లి కింద ప్రాంతాలకు సాగునీరు విడుదలచేశామని వెల్లడి.

చక చకా పోలవరం.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సమీపిస్తున్న కొద్దీ లెఫ్ట్ మెయిన్ కెనాలా కూడా దృష్టిపెట్టాలన్న సీఎం. ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపిన అధికారులు. ఈసీఆర్ఎఫ్ డ్యాం గ్యాప్–1లో శాండ్ ఫిల్లింగ్, వైబ్రో కాంపాక్షన్ పనులు పూర్తయ్యాయని వెల్లడించిన అధికారులు. గ్యాప్–2 వద్ద కూడా ఇదే పనులు చురుగ్గా సాగుతున్నాయని వెల్లడించిన అధికారులు. కేంద్ర జలశక్తి శాఖ, కేంద్ర జలమండలి అధికారులు గైడ్ బండ్లో కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారని వెల్లడించిన అధికారులు. నేల స్వభావంలో మార్పులు కారణంగా ఇది జరిగి ఉండొచ్చని అనుమానాన్ని కమిటీ వెల్లడించిందన్న అధికారులు. దెబ్బతిన్న ప్రాంతాన్ని రాక్ డంప్తో, సిమెంట్ స్లర్రీతో నింపాలని, గేబియన్స్తో సపోర్టు ఇవ్వాలని కమిటీ సూచించిందని తెలిపిన అధికారులు. ఆమేరకు పనులు ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపిన అధికారులు. పూర్తి విశ్లేషణ తర్వాత శాశ్వతంగా చేయాల్సిన మరమ్మతులను సూచిస్తామని కమిటీ చెప్పినట్టుగా వెల్లడించిన అధికారులు. పోలవరం తొలిదశను పూర్తిచేయడానికి కేంద్ర ఆర్థికశాఖ రూ.12,911.15 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని, కేంద్ర కేబినెట్లో పెట్టేందుకు కేబినెట్ నోట్ తయారీపై వివిధ మంత్రిత్వశాఖల మధ్య సంప్రదింపులు కొలిక్కి వస్తున్నాయని వెల్లడించిన అధికారులు. పోలవరం మొదటి దశ పరిధిలోకి వచ్చే 20,946 ముంపు బాధిత కుటుంబాల్లో 12,658 మందిని ఇప్పటికే తరలించామని, మిగిలిన 8,288 మందిని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్న అధికారులు. అవుకు రెండో టన్నెల్ నిర్మాణం పూర్తి, చివరిదశలో లైనింగ్ కార్యక్రమం ఉందని, ఆగస్టులో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించిన అధికారులు. అవుకు ద్వారా 20వేల క్యూసెక్కుల సముద్రంలో కలిసే కృష్ణా వరదజలాలను రాయలసీమ దుర్భిక్షప్రాంతానికి తరలించేందుకు మార్గం సుగమమైందని, వరదలు సమయంలో సముద్రంలో కలవకుండా నీటిని కరవు పీడిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉంటుందని తెలిపిన అధికారులు. వెలిగొండ ప్రాజెక్టు పనులపై పురోభివృద్ధిని సీఎంకి వివరించిన అధికారులు. ఇప్పటికే మొదటి టన్నెల్ పూర్తయ్యిందని, రెండోటన్నెల్ పనులుకూడా కొలిక్కివస్తున్నాయని తెలిపిన అధికారులు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో రెండో టన్నెల్ హెడ్ రెగ్యులేటర్ పనులు 92.14శాతం పూర్తయ్యాని, ఆగస్టు నాటికి హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తిచేస్తామన్న అధికారులు. టన్నెల్ తవ్వకం పనులు 18,787 మీటర్లకుగానూ, 17,461 మీటర్లు పూర్తిచేశామన్న అధికారులు. నీటిని తరలించడానికి వీలైనంత తర్వగా మిగిలిన పనులు త్వరగా పూర్తిచేయాలని సీఎం ఆదేశం. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా గొట్టిపాడు డ్యాం, కాకర్ల డ్యాం, తీగలేరు అప్రోచ్ ఛానల్, తీగలేరు హెడ్ రెగ్యులేటర్, ఈస్టన్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్ పనులు దాదాపుగా పూర్తికావొచ్చాయన్న అధికారులు.

**వంశధార పనులపైనా సీఎం సమీక్ష..**

ఈ ఏడాది వంశధార స్టేజ్–2, ఫేజ్–2 కింద డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్‌ను కూడా పూర్తిచేస్తున్నామన్న అధికారులు. గొట్టాబ్యారేజీ నుంచి కూడా ఎత్తిపోతల ద్వారా హిరమండలం రిజర్వాయర్‌ను నింపే కార్యక్రమం వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చాలన్న సీఎం. తోటపల్లి బ్యారేజీ కింద మిగిలిపోయిన పనులు, తారకరామ తీర్థసాగర్, మహేంద్ర తనయ రిజర్వాయర్లపై సీఎం సమీక్ష. ఈ పనులన్నీ వేగంగా జరుగుతున్నాయన్న అధికారులు. వీటి తర్వాత ప్రాధాన్యతగా నిర్ణయించుకున్న ప్రాజెక్టులపైనా సీఎం సమీక్ష. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు దాదాపుగా పూర్తికావొచ్చాయన్న అధికారులు. ఏపీ నాలుగు జాతీయ జల అవార్డులు (నేషనల్ వాటర్ అవార్డ్స్ 2022) దక్కించుకోవడంపై మంత్రి, అధికారులను అభినందించిన సీఎం.

నీటి వనరుల సంరక్షణ, నిర్వహణకు గాను ఉత్తమ రాష్ట్రాల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచిన ఏపీ, ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ నారాయణ రెడ్డి

ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్, ఈఎన్సీ సీ.నారాయణ రెడ్డి, ప్రాజెక్ట్ అడ్మినిస్టేటర్ ప్రవీణ్ ఆదిత్య, పలువురు చీఫ్ ఇంజినీర్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నేడు సీఎం విజయవాడ పర్యటన

- జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేడు విజయవాడలో పర్యటించనున్నారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఉదయం 10.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి ఏ కన్వెన్షన్ సెంటర్కు చేరుకుని జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పాల్గొని టెన్త్, ఇంటర్ స్టేట్ లెవల్ టాపర్స్ని సత్కరించనున్నారు. అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

# ఉపాధ్యాయులకు బోధనేతర పనులు చెప్పం



(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయాలను ఉపాధ్యాయ సంఘాలకు వివరించామన్నారు. 82 వేలకు పైగా ఉపాధ్యాయ బదిలీలు కోరారన్నారు. అలాగే రాష్ట్రంలో 679 ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించినట్లు మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. 50 మంది ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓలుగా పదోన్నతి కల్పిస్తామని వివరించారు. ప్రస్తుతం 355 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. పాఠశాలల్లో రాత్రి వాచ్ మెన్ పోస్టులను ఇప్పటికే భర్తీ చేశామన్నారు. 175 ఇంజినీరింగ్ ప్రొఫెసర్లతో టీచర్లకు సాంకేతిక పరిజ్ఞానం కల్పిస్తామన్నారు. 98 మంది కంటే తక్కువ సంఖ్య ఉన్న పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు లేరన్నారు. సబ్జెక్టు టీచర్లు లేని చోట విద్యార్థులను సమీప పాఠశాల్లో చేర్పించాలన్నారు. పదో తరగి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన వారికి అభినందన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నేడు సీఎం జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా విజయవాడలో అభినందన కార్యక్రమాలు చేపడుతున్నామని బొత్స వివరించారు. విద్యా కానుక కిట్ల పంపిణీని వారంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సత్కరించే జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి వేదికను సిద్ధం చేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి చేపడుతున్న ఏర్పాట్లను సోమవారం మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, ఇంటర్మీడియట్‌ఎడ్యుకేషన్ కమీషనర్ యం.వి.శేషగిరిబాబు, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, ఎంఎల్‌సి తలశిల రాఘురామ్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్‌కలెక్టర్ అదితి సింగ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. నేడు ఉదయం నగరంలోని ఎకన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే జగనన్న అణిముత్యాల కార్యక్రమానికి ఏర్పాట్లను పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి ఇంటర్‌మీడియట్, డిగ్రీలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ప్రసంశ పత్రాలు, మెమోంటో, శాలువతో ఘనంగా సత్కరించనున్నారన్నారు. రాష్ట్ర స్థాయిలోని మొత్తం 88 మంది విద్యార్థులలో పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన 42 మంది విద్యార్థులు, ఇంటర్‌మీడియట్‌లోని అన్ని గ్రూపులలో వివిధ మేనేజ్‌మెంట్‌లలో ప్రథమ స్థాయిలో నిలిచిన 26 మంది విద్యార్థులు, డిగ్రీలోని వివిధ మేనేజ్‌మెంట్‌లలో ప్రథమ స్థాయిలో నిలిచిన 20 మంది విద్యార్థులు ఉంటారన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ప్రదానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ ఉంటారని మంత్రి అన్నారు. వేదికపై ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు ఉండాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడప శేషగిరి, ఇంటర్‌మీడియట్ ఎగ్జామినేషన్స్ డైరెక్టర్ దేవానందరెడ్డి, మిడ్ డే మీల్స్ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఇంటర్‌మీడియట్ ఆర్ఐవో రవికుమార్, డిఇవో సివి రెణుక, సమగ్ర శిక్ష ఏపిసి జి. మహేశ్వరరావు ఉన్నారు.

## బాబు స్క్రిప్ట్ మేరకే పవన్ స్పీచ్

(మొదటిపేజీ తరువాయి)

పుట్టిన బిడ్డను ఎత్తుకున్న పనికిమాలిన వ్యక్తి చంద్రబాబు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారాహి అనే అమ్మవారి వాహనం పేరు పెట్టుకొని దానిపైకి ఎక్కి పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రెండుసార్లు ఓడిపోయిన పవన్ కల్యాణ్, అమ్మవారి శాపంతో మళ్లీ ఓడిపోతారన్నారు. తాడేపల్లిలో మంత్రి అంబటి రాంబాబు ప్రెస్ మీట్ నిర్వహించారు. వైఎస్ జగన్ రెక్కల కష్టం మీద పార్టీని ఈ స్థాయికి తీసుకొచ్చారని, ఎవరిదగ్గరో పార్టీని లాక్కోలేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు, దత్తపుత్రుడు కలిసి నోటికొచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకోబోమన్నారు. పవన్ కల్యాణ్, చంద్రబాబు కూడబలుక్కొనే వ్యాఖ్యలు చేస్తున్నారని, సత్యహరిశ్చంద్రుల్లా కలరింగ్ ఇస్తూ అబద్దాలు చెబుతున్నారని అన్నారు.దిగజారి మాట్లాడే పవన్ రాజకీయాలకు అస్సలు పనికి రాడు. షూటింగ్ బ్రేక్స్‌లోనే ఆయన ఆంధ్రాలో అడుగు పెడతారు. ఏపీలోనే ఉంటానని పవన్ కల్యాణ్ చెప్పగలరా? దమ్ముంటే ఇవాళ్టి నుంచి పూర్తి స్థాయిలో రాజకీయాల్లో ఉంటానని పవన్ కల్యాణ్ చెప్పగలడా? తనకు ప్రాణహాని ఉందంటూ పవన్ కల్యాణ్ సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారు. పవన్‌కు ఎవరి మీద అనుమానం ఉందో కచ్చితంగా చెప్పి తీరాలి. నిజంగా ప్రాణహాని ఉంటే ప్రభుత్వానికి సాక్ష్యాధారాలు ఇవ్వాలి. ప్రాణహాని ఉంటే పోలీసులకు కంప్లెంట్ ఎందుకు చేయలేదు. క్లారిటీలేని పార్టీ జనసేన, పవన్ ఓ పిరికి పంద. చంద్రబాబుకు మద్దతు పలకడానికి పుట్టిందే జనసేన పార్టీ. జనసేనను ఉంచుతాడో, మూసేస్తాడే పవన్ కల్యాణ్ కే తెలీదు. చంద్రబాబును సీఎంగా చేయడమే పవన్ లక్ష్యంగా పెట్టుకున్నాడు. పవన్ కల్యాణ్ లక్ష్యం నెరవేరే అవకాశమే లేదు. ఆయన మాటలు నమ్మి యువత మోసపోకండి. పవన్ పిచ్చి చేష్టలకు పిల్లలను బలి చేయవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. శ్రీవాణి ట్రస్టు గురించి చంద్రబాబు, పవన్ మాట్లాడుతున్నారు. పవన్ కల్యాణ్ చెప్పులు పోగొట్టుకున్నట్లు బట్టలు కూ డా పోగొట్టుకుంటాడు. కేవలం అండర్ వేర్‌తోనే కనిపిస్తాడు. పవన్ కల్యాణ్ అంత మగాడివా? పవన్ రాజకీయం చేస్తున్నారా? రౌడీయిజం చేస్తున్నారా? అంటూ మంత్రి అంబటి మండిపడ్డారు. కురుక్షేత్ర యుద్ధం ప్రారంభం అవుతుందట! ఇప్పటికే కౌరవ వధ జరిగింది కదా. వైఎస్ఆర్, వైఎస్ జగన్ చేతిలో ఇప్పటికే కౌరవ వధ జరిగింది. రెండు చోట్ల ఓడిపోయిన పవన్ వచ్చే ఎన్నికల్లో మరోసారి ఓడిపోతారు. వారాహి అంటే అమ్మవారు. అమ్మవారి పేరుతో పవన్ కల్యాణ్ వాహనం పేరు పెట్టుకొని దానిపైకి ఎక్కి అబద్దాలు మాట్లాడుతున్నారు. అమ్మవారి శాపంతో ఇక పవన్ కల్యాణ్ సినిమాలేవి హిట్ కావు. ఇది అమ్మవారి శాపం అని అంబటి రాంబాబు అన్నారు.

## పది నెలలు ఓపిక పడితే.. మనదే సర్కారు: లోకేశ్

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గంజాయి స్మగ్లర్లను పోలీసులు వదిలేస్తున్నారు. వాహనాలకు చలాన్లు వేయడమే పోలీసుల ప్రధాన విధిగా మారింది. టీడీపీ అధికారంలోకి వస్తే ఆటోవాలాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తాం. ఎలక్ట్రానిక్ ఆటోల కోసం ఛార్జింగ్ స్టేషన్లు అందుబాటులోకి తీసుకొస్తాం. అధికారంలోకి వస్తే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్ నిధులతో ఆకిలివలసలో నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని జగన్ గతంలో చెప్పారు. ఇప్పుడు ఇల్లు మీరే కట్టుకోండని జగన్ చెబుతున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మేమే ఇల్లు కట్టించి ఇస్తాం అని లోకేశ్ పేర్కొన్నారు.

## కొనసాగనున్న పవన్ యాత్ర

కాకినాడ, జూన్ 19 (మనం న్యూస్): కోనసీమ జిల్లాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 'వారాహి' యాత్ర షెడ్యూల్ ఖరారైంది. నేటి సాయంత్రం కాకినాడ నుంచి ముమ్మిడివరంలో పర్యటించనున్నారు. 21న ముమ్మిడివరంలో ఉదయం జనవాణి, సాయంత్రం సభ ఏర్పాటు చేయనున్నారు. అలాగే 22న అమలాపురంలో జనవాణి కార్యక్యరమం ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా 23న సాయంత్రం అమలాపురంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. 24న పి.గన్నవరం, రాజోలులో ఆయన పర్యటించనున్నారు. 25న రాజోలు మలికీపురంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర కొనసాగుతోంది. ఇదివరకే మూడు బహిరంగ సభలలో పాల్గొని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. అయితే వారాహి యాత్రపై వచ్చింది. పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర షెడ్యూల్ మార్పు చేసినట్లు జనసేన నేతలు తెలిపారు. గోదావరి జిల్లాలో పవన్ కళ్యాణ్ 'వారాహి' యాత్ర పర్యటన తేదీల మార్పు చేశారు.

# తుపానుపై అప్రమత్తంగా వుండాలి

● మేయర్ శిరీష, కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూన్ 19, మనం న్యూస్ : తిరుపతి నగరంలో రానున్న తూపాన్‌పై అప్రమత్తంగా వుండాలని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జరగగా, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత , డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, పాల్గొనగా, వచ్చిన సమస్యలను పరిశీలించి ప్రజల సమస్యలని పరిష్కరించాలని కమిషనర్ హరిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. మొదట డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ టౌన్ క్లబ్ వద్ద ఫ్రీ లెఫ్ట్ కొరకు స్థలం వదిలినందుకు ఆ స్థలానికి టిడిఆర్ బాండ్లు అందించాలని, మజ్జిగ కాలువ వద్ద నుండి అవిలాల వైపు వెల్లేలా కాలువలు ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని చెప్పగా, పరిశీలించి తగు చర్యలు చేపడుతామని కమిషనర్ హరిత చెప్పడం జరిగింది. అదేవిధంగా కార్పొరేటర్ నరశింహాచారి వివతిపత్రం అందిస్తూ మంచినీళ్ళగుంట వద్దనున్న కర్మ క్రియల స్థలం చాలడం లేదని, 22, 23, 24, 25, 26 వార్డుల్లోని ప్రజలకు అనుకూలంగ వుండేలా భాలాజీ కాలనీ శ్మశానం నందు కర్మ క్రియలకు వంద అంకణాలు కేటాయించి భవనం నిర్మించాలన్నారు. సోమవారం వచ్చిన పిర్యాధుల్లో కట్టక్రింద పల్లె శ్మశానంను ఆక్రమిస్తున్నారని, ప్రహరి గోడ



నిర్మించాలని, బోరు మరమ్మత్తులు చేయించాలనే పిర్యాదుపై స్పందిస్తూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులకు సూచనలు చేస్తూ నగరంలోని శ్మశానాలను పరి శుభ్రంగా వుండేలా చూడాలన్నారు. అలిపిరి దగ్గర అంగడివాళ్ళు రోడ్డును ఆక్రమించడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, శ్రీనివాసం దగ్గర రోడ్డును త్రవ్వి తిరిగి పూడ్చలేదని, పోస్ట్ ఆఫీస్ వద్ద మ్యాన్ హోల్‌కి మూత ఏర్పాటు చేయాలని, ఓల్ తిరుచానూర్ రోడ్డు కరెంట్ ఆఫీస్ ఎదురుగా వున్న ఇంటి వారు రేకులు వేయడం వలన స్కూల్ బస్సు వెల్లుటకు కూడా ఇబ్బందిగా వుచెట్లుపిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ హరిత అధికారులకు సూచించారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజ్ సమస్యలుపై వచ్చిన పిర్యాధులపై వెంటనే తగు చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న తుపాన్ పై అప్రమత్తంగా వుండాలని, ఎక్కడైన చెట్లు కూలితే వెంటనే తొలగించేలా సిబ్బందిని కల్గి వుండాలని, వర్షం నీరు సాఫీగా వెల్లేలా అన్ని కాలువలు చక్కగా నిర్వహణలో వుండాలని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. సోమవారం జరిగిన డయల్ యువర్ కమిషనర్ కు 12 పిర్యాధులు, అదేవిధంగా స్పందన కార్యక్రమంలో 15 అర్జీలు, పిర్యాధులు అందగా వాటిని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, సెక్రటరి రాధిక, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాల సుబ్రమణ్యం, హెల్త్ ఆఫీసర్లు శ్రీనివాసులు, శ్రీనాధ్ రెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, సంజీవ్ కుమార్, దేవిక, గోమతి, మహేష్, నరేంద్ర, మేనేజర్ చిట్టిబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

## కాబోయే ప్రధాని రాహుల్ గాంధీయే

● కలికిరి నారాయణ స్వామి



పాకాల, జూన్ 19, మనం న్యూస్ : కాబోయే భారత ప్రధాన మంత్రి రాహుల్ గాంధీయేనని కాంగ్రెస్ పార్టీ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యులు కలికిరి నారాయణ స్వామి అన్నారు. సోమవారం పాకాలలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత రాహుల్ గాంధీ 53 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలికిరి నారాయణ స్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశం వైపు చూస్తున్నాయని ఈ ఘనత ప్రస్తుత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలదేనన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యమని, అన్ని వర్గాలు సుభిక్షంగా జీవించేది కాంగ్రెస్ పాలనలోనే నన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, సుధాకర్, శ్రీ చరణ్ తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



సత్యవేడు, జూన్ 19, మనం న్యూస్: చిన్నఈటిపాకం గ్రామ పంచాయతీకి సంబంధించిన పాలగుంట గ్రామంలో ఊరి చివరన రోడ్డు ప్రక్కన ఉన్న డంప్ యార్డ్ కి 100 మీ సమీపంలో పొదల కాలువలో పడి ఉన్న శవాన్ని అక్కడి ఊరి మనుషులు గుర్తించి సత్యవేడు పోలీస్ స్టేషన్‌కి తెలియ పరచగా ఎస్ ఐ పురుషోత్తం రెడ్డి మరియు కానిస్టేబుల్ పిజి హరి, ఏ శివకుమార్ లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా ఆ వ్యక్తి యొక్క శవం తెల్లటి చొక్కా నలుపు చెక్స్ ప్యాంటు వేసుకొని బాగా గుర్తుతెలియని స్థితిలో ఉండటం తో పాటు అతని ప్యాంటు జేబులో ఒక ఐడి కార్డు దొరికగా అందులో పుజిత ఇంజనీరింగ్ ప్రైవేటు లిమిటెడ్ అని ఉండటంతో పోలీస్ వారు ఆ కంపెనికి తెలియ పరచగా ఆ కంపెనీ వారు అక్కడికి వచ్చి అతను జార్ఖండ్ రాష్ట్రము గడువా జిల్లా బాలేకాడ్ గ్రామానికి కి చెందిన ఉమేష్ సింగ్ అని ఇక్కడ లేబర్ వర్క్ చేస్తూ రాత్రి పూట బాగా తాగే అలవాటు ఉండటం తో సోమవారం నుండి పనులకు రాక పోయినా ఊరికి వెళ్ళి ఉండ వచ్చని పట్టించు కోలేదని కాంట్రాక్టర్ సూరజ్ కుమార్ తెలిపాడు. పోలీస్ వారు వివరాలు నమోదు చేసుకొని కాంట్రా క్టర్ను విచారిస్తున్నారు.

## చంద్రబాబు చిత్ర పటాన్ని చిత్రీకరించిన అభిమాని తరుణ్



రామకుప్పం, జూన్ 19, మనం న్యూస్ : రామకుప్పం మండలం పెద్దూరు గ్రామ పంచాయితీ ఆరిమాని పెంట గ్రామానికి చెందిన ఎస్ తరుణ్ చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని చిత్రీకరించానని సోమవారం తెలియ జేశారు తరుణ్ తెలుగు దేశం పార్టీపై చంద్రబాబు నాయుడుపై ఉన్న అభిమా నంతో వైట్‌చార్ట్‌పై నల్ల పెన్ను చుక్కల తో చిత్రీకరించానని తనకు 24 గంటలు రెండురోజులు పాటు శ్రమిం చానన్నారు కుప్పం నియోజక వర్గంలోని నాలుగు మండలాలో చంద్ర బాబునాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరుపురాని పనులు గా తన వృదయంలో నిలిచిందని నాకున్న అభిమానంతో చంద్ర బాబూనాయుడు చిత్రపటాన్ని చిత్రీకరించానన్నారు నాయెక్క అభిమా నాన్ని నాయకులు కార్యకర్తలు గుర్తించి ప్రోత్సాహించాలని విజ్ఞప్తి చేశారు.

## వానలో సైతం గడపగడపకు మహా పాదయాత్రలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



పాకాల, జూన్ 19, మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గాదంకి పంచాయతీలో సోమవారం ఏడవవ రోజు గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమం సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. గ్రామ ప్రజలు మహిళలు పూర్ణ కుంభం స్వాగతం పలికి హారతులు పట్టారు. గడపగడపకు మహా పాదయాత్ర గుంతగాదంకి ,హరిజనవాడ, మాదిగ పల్లి,గాదంకి, బత్తినివారిపల్లి, నల్ల రాళ్ళ హరిజనవాడ, గుడివారిపల్లి, ఇరుగు రంగయ్యగారిపల్లిలలో వాన సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ గడపగడపకు మహా పాదయాత్ర నిర్వహించారు. గాదంకి పంచాయతీలో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పూర్ణ కుంభంతో మహిళలు స్వాగతం పలికినారు. ప్రజలు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ హారతులతో స్వాగతం పలికారు. రాబోయే 2024 ఎన్నికల్లో ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు.

## బిసిఎన్ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్ వారి పర్యవేక్షణలో మిషన్ సిపిఆర్




కుప్పం, జూన్ 19, మనం న్యూస్: కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలోని లియో లయన్స్ క్లబ్ వారు బిసియన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ వారి పర్యవేక్షణలో మిషన్ సిపిఆర్ అనే కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ మిషన్ సిపిఆర్ యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు వివరిస్తూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా ఆరోగ్యకరంగా ఉన్న ప్రజలు కూడా గుండెపోటుకు గురవుతున్నారని అలా గుండెపోటుకు గురైన వారు సమయానికి తగిన చికిత్స అందక మరణిస్తున్నారని అటు వంటి మరణాలను అరికట్టాలని ఉద్దేశంతో మిషన్ సిపిఆర్ అనే కార్యక్రమాన్ని మొదలెట్టి ఈ మిషన్ సిపిఆర్ ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కార్యక్రమాలను చేపట్టి సమాజానికి తమ వంతు అవగాహన ఏర్పరిచి సహాయం చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని కుప్పం ఇంజనీరింగ్ కళాశాల లియో క్లబ్ విద్యార్థులు తెలిపారు. ఈ యొక్క మిషన్ సిపిఆర్ ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని తమకు ఇలాంటి అవకాశాన్ని కల్పించిన కుప్పం ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి అదే విధంగా కుప్పం లయన్స్ క్లబ్ వారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మిషన్ సిపిఆర్ కార్యక్రమాన్ని తమ కళాశాల విద్యార్థులు ప్రజల ముందుకు తీసుకురావడానికి ఎంతో గర్వంగా ఉందని ఈ సిపి ఆర్‌పై మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి పదివేల మంది విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని తమ విద్యార్థులు తీసుకోవడం ఎంతో గర్వంగా ఉందని బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగ రాజు , కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా.ఎన్. సునీల్ రాజ్ మరియు సీఈఓ సాగర్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఈసి ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ మహదేవన్,లయన్స్ క్లబ్ అధక్షులు డా. మహేష్, సభ్యులు పీజీ సెల్వం, శివ కుమార్, మతిన్, లెనిన్, సుబ్రహ్మణ్యం మరియు లియో ఫీచర్ కేఇసి, లియో అమిగోస్ కేడీసీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే లక్ష్యం : మోహిత్ రెడ్డి

చంద్రగిరి, జూన్ 19, మనం న్యూస్: చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలందరి ఆరోగ్యమే తమ లక్ష్యం అని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ లోని అరిగిల వారిపల్లి ప్రాథమిక పాఠశాల, పనపాకం హైస్కూల్, రవణప్ప గారిపల్లి లలో, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం ఉదయం మోహిత్ రెడ్డి మెడికల్ క్యాంపులను సందర్శించారు.ఈ సందర్భంగా మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలను,వైద్య సిబ్బందిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరి ఆరోగ్యమే తమ ముఖ్య ఉద్దేశమని అందుకోసం నియోజకవర్గ వ్యాప్తంగా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని మోహిత్ రెడ్డి కోరారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటే ఏమి చేసిన చేయకపోయినా పట్టించు కోరన్నారు. అందుకే రూ2,950 విలువ చేసే వైద్య పరీక్షలను ఉచితంగా చేపడుతున్నామని ఆయన అన్నారు.సుమారు 25 రకాల వైద్య పరీక్షలను చేయించడంతోపాటు వారి ఆరోగ్య వివరాలను గోప్యంగా సంబంధిత వ్యక్తికి సీల్ కవర్లలో అందజేయనున్నట్టు వెల్లడించారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉంటే వారికి వైద్య సేవలను తామే తీసుకెళ్లి ఆసుపత్రుల్లో చేర్పించి వైద్యం అందిస్తామన్నారు. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ వైద్య శిబిరానికి వచ్చి వైద్య సదుపాయాలను పొందాలని ఆయన అన్నారు.



ఈసీజీ,రక్త పరీక్షలను, ప్రతి ఒక్క వ్యక్తి ఉపయోగించుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, ఎంపీడీవో రమేష్ బాబు, ఎమ్మార్వో శిరీష, డి ఎల్ పి ఓ రూపరాణి, ఈవోపీఆర్డి శశిరేఖ, యంఎల్ఏ పిఏ శ్రీనివాసులు, వైస్ఎంపీపీ వెంకటరత్నం, పార్టీ నాయకులు కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి, అగరాల దేవా రెడ్డి,మణి యాదవ్, పి.చంద్రశేఖర్ రెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పానేటిచెంగల్రాయులు,సిహెచ్ రెడ్డెప్ప,వరలక్ష్మి, కనగోపాల్, నాగభూషణం, ఢిల్లీశ్వర్, మాతయ్య, అజయ్ కుమార్,డి చెంగల్రాయులు,పంచాయతీ కార్యదర్శి శిరీష, విఆర్వో శ్రీవానిసులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లిపూడి, తాడిపత్రిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

● బియ్యపు పవిత్ర రెడ్డి



తొట్టంబేడు, జూన్ 19, మనం న్యూస్ : మండలంలోని తాటిపర్తి,కలిపుడి గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్ లేకపోవడంతో గ్రామస్తులు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి తమ సమస్యను తెలియజేయడంతో,ఎమ్మెల్యే తొట్టంబేడు మండల ఇంచార్జ్ పవిత్ర రెడ్డికి సమస్యను పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. పవిత్ర రెడ్డి కజారియా కంపెనీ వాళ్ళతో 11 లక్షల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు.ఈ మినరల్ వాటర్ ప్లాంట్లను సోమవారం పవిత్ర రెడ్డి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు.దీంతో గ్రామస్తులు పవిత్ర రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియ జేశారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ.. తమ సమస్యను వెనువెంటనే పరిష్కరించినందుకు పవిత్ర రెడ్డి కి తమ గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు కజేరియా కంపెనీ వారికి ఆనందం వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వంలో తమ సమస్యలు తెలియజేసిన వెంటనే పరిష్కరిస్తూ గ్రామాలను అభివృద్ధి పరుస్తూ,సమస్యలు లేనటు వంటి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కి తమ గ్రామస్తులు ఎల్లవేళలా రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలియ జేశారు. పవిత్ర రెడ్డి మాట్లాడుతూ..గ్రామ సమస్యలను తెలియజేసిన వెంటనే మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన కజేరియా కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, తొట్టంబేడు మండలంలో ఎటువంటి సమస్య లు ఉన్న తమకు తెలియజేస్తే ఎమ్మెల్యేతో సంప్రదించి ఆ సమస్యను పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల కన్వీనర్ ఉన్నం. వాసుదేవ్ నాయుడు, సర్పంచ్ నాగేంద్ర,ఎంపీటీసీ సోబన్ బాబు,బొనుపల్లి చంద్రయ్యా నాయుడు, కజారియా ప్లాంట్ ఇంఛార్జి రాజేంద్ర,హెచ్.ఆర్ సుధాకర్, పెరుమాళ్, జగదీశ్వర్ రెడ్డి,గంగాధరం ,మునిరాజ, మురళి రెడ్డి,మురళి నాయుడు, రామ నాయుడు, సోమశేఖర, బాల ప్రసాద్, ఓంకార్, చంద్ర, చంద్ర రెడ్డి, బతి రెడ్డి, సుబ్రమణ్యం నాయుడు, శంకరయ్య, రాధయ్య, జనార్ధన్ నాయుడు, సుందర్ నాయుడు,పెద్ద అబ్బాయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడికి గిట్టుబాటు ధర ఇవ్వాలి



చిత్తూరు, జూన్ 19, మనం న్యూస్ : మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు మాట్లాడుతూ, మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, తోతాపురి కిలోకు 20 రూపాయల ధర రైతులకు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. రైతులు, మామిడి పరిశ్రమల యాజమాన్యలు, దళారీ వ్యాపారులతో అత్యవసర సమావేశం నిర్వహించి రైతుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఇప్పటివరకు మామిడికాయలు నేల రాలి, పంట నష్టపోయిన రైతులకు తక్షణం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.. ఈ విషయాన్ని భారతీయ జనతా పార్టీ చిత్తూరు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ద్వారా తెలియచేసి, గిట్టుబాటు ధర ఇవ్వకపోతే ప్రభుత్వమైనా ధరల స్థిరీకరణ నిధి నుండి మిగిలిన పైకాన్ని రాయితీగా చెల్లించి, రైతులను ఆదుకోవాలని కిసాన్ మోర్చా నాయకులు కొత్తూరు బాబు, హరిబాబు చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు కొత్తూరు బాబు, హరిబాబు చౌదరి, బిజెపి నాయకులు జయ కుమార్, రామభద్ర, సురేష్ కుమార్, సోమనాథ్ గౌడ్, ఏలుమలై, కుమార్ బాబు, రవీంద్రారెడ్డి, పాండియన్ ఇతర రైతు నాయకులు పాల్గొన్నారు.

## రేపు పూతలపట్టులో రెవెన్యూ సమస్యల పరిష్కారానికై రెవెన్యూ సదస్సు



చిత్తూరు,జూన్ 19, మనం న్యూస్ : ఈ నెల 21న పూతలపట్టు ఎంపీడీఓ కార్యాలయంలో రెవెన్యూ సదస్సును నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, రెవెన్యూ సమస్యల పరిష్కారం నిమిత్తం దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి అర్జీదారులు వచ్చే పని లేకుండా రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదనన్నారు. ఇందులో భాగంగా ఈనెల 21 న బుధవారం పూతలపట్టు నియోజకవర్గ పరిధి లోని మండలాలలో రెవిన్యూ సమస్యల పరిష్కారానికై పూతల పట్టు ఎంపీడీఓ కార్యాలయం నందు ఉ.10 గం.ల నుండి మ. 1గం. వరకు జరుగు రెవిన్యూ సదస్సు లో నిర్వహించడం జరువుతుందని, ఈ సందర్భంగా రెవెన్యూ సంబంధిత అర్జీలను మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్ఓలు సంబంధింత అధికారులు హాజరు కావడం జరుగుతుందన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



ములకలచెరువు, జూన్ 19, మనం న్యూస్ : ములకల చెరువు మండల పరిధిలోని రౌడీ షీటర్లకు సోమవారం ఎస్ఐ ఎస్ గాయత్రి కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు రౌడీషీటర్లు పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని కౌన్సె లింగ్ చేశారు. మంచి నడవడిక కలిగిన రౌడీ షీటర్లపై షీట్లపై తొలగించడానికి ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని ఎస్ఐ ఎస్ గాయత్రి తెలిపారు.

# శ్రీ ధర్మరాజస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు గోడ పత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, జూన్ 19, మనం న్యూస్ : శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధాలయమైన ద్రౌపతి దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములను పురస్కరించుకొని సోమవారం గోడ పత్రికలను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, బోర్డు సభ్యులు, ఈఓ సాగర్ బాబు ఆవిష్కరించారు. ఆలయంలోని దక్షిణామూర్తి వద్ద గోడపత్రికలకు అర్చకులు, వేద పండితులు పూజలు నిర్వహించి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుచే ఆవిష్కరింపజేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది ద్రౌపతి దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు బ్రహ్మోత్సవాలకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ ఏడాది అగ్నిగుండం తొక్కే భక్తులకు కంకణానికి వసూలు చేసే రుసుము పూర్తిగా ఉచితం అని తెలిపారు. దేవస్థానం ధర్మకర్తల మండలి



అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ నుంచి ద్రౌపతి దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార ధ్వజారోహణంతో ప్రారంభమవుతుందిని 30వ తేదీ అర్జున్ తపస్సు, 27 తేదీ ద్రౌపతి కళ్యాణం, రెండవ తేదీ అగ్ని గుండ ప్రవేశం కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బుల్లెట్ జై శ్యామ్, సాధన మున్నా, కొండూరు సునీత, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు జూలకంటి సుబ్బారావు, చింతామణి పాండు, దేవస్థాన అధికారులు ఏఈఓ సతీష్ మాలిక్, లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, దేవస్థాన ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ వేద పండితులు అర్ధగిరి, హేమంత్ శర్మ, పరిచారకులు గోవింద్ శర్మ, రాకేష్ శర్మ, పట్టణ ప్రము ఖులు కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, కొల్లూరు హర్ నాయుడు, పసల కృష్ణయ్య, కొట్టే సత్యం, వెంకటేష్, బాలశెట్టి నరసింహులు, బాలా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న లడ్డు పోటు పనులు

- పరిశీలించిన ఈవో, వెంకటేష్ చైర్మన్ మోహన్ రెడ్డి



కాణిపాకం , జూన్ 19, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం నందు నూతనంగా నిర్మిస్తున్న లడ్డు పోటు నిర్మాణ పనులను పరిశీలించిన దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి , మరియు ఈ.వో వెంకటేశు , ఈ నిర్మాణం నందు నూతన హంగులతో లడ్డు పోటు మరియు పడితరం స్టోర్ వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసి అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ గారు, మరియు ఈ,ఓ, ఈ.ఈకి సూచించారు, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి, కాంట్రాక్టర్ శ్రీధర్ రెడ్డి, ఏ.ఈ అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలసిన బియన్ కండ్రిగ టీడీపీ అధ్యక్షులు



బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 19, మనం న్యూస్ : వెంకటగిరి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో సోమవారం బుచ్చినాయుడు కండ్రిగ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యం సుధాకర్ నాయుడు కలిశారు. ఈ సందర్బంగా బుచ్చినాయుడు కండ్రిగలో బాలకృష్ణ జన్మదినం సందర్భంగా బ్యానర్ ఏర్పాటుకు సంబంధించిన వివాదంకు సంబంధించిన విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లి సంబంధించిన కేసులు విషయాలును వివరించారు. నారా లోకేష్ వివరాలన్నీ అడిగి తెలుసుకుని వార్తపత్రికల్లో వచ్చిన కదనాలను చూసి అనవసర రాద్ధాంతం చేసే అవినీతి అధికారులను గుర్తుపెట్టుకుని ఉంటామని న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారని సుధాకర్ నాయుడు తెలిపారు. అలాంటి అవినీతి అధికారులపై పోరాటం చేసి ప్రజల దృష్టికి తీసుకు వెళ్లాలని సూచించారని చేపినట్టుతెలిపారు.

## మదనపల్లి సమావేశానికి తరలిన రామసముద్రం బిఎస్‌పి నాయకులు



రామసముద్రం, జూన్ 19, మనం న్యూస్: మదనపల్లిలో జరగబోతున్న బహుజన రాజ్యాధికార సభకు రామసముద్రం మండలం నుంచి బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు వందలాదిగా తరలి వెళ్లడం జరిగింది. మదనపల్లి మిషన్ కాంపౌండ్ నందు జరగబోతున్నటువంటి బహుజన రాజ్యాధికార సభలో ముఖ్య అతిథిగా రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్ మరియు తెలంగాణ స్టేట్ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వచ్చిన సందర్బంలో సభను జయప్రదం చేయడానికి అన్నమయ్య డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ పార్థసారథి ఆధ్వర్యంలో వందలాదిగా తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూగవాడి చంద్రన్న, సహదేవ ,శశి ,చౌక్కాడ్లపల్లి రమణ,కురిజల శ్రీరాములు ,ఉప్పునిల్లి అశోక్ ,చంద్రప్ప ,రామన్న ,కుమార్, మల్లికార్జున ,నారాయణ ,సుందర ,తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలి

తిరుపతి, జూన్ 19, మనం న్యూస్ : అమర్నాథ్ అనే బాలుడి మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని తిరుపతి నగరంలో టౌన్ క్లబ్ సర్కిల్ వద్ద నుంచి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీని సాధికార కమిటీ సభ్యులు జగన్నాధం ఆధ్వర్యంలో నిర్వహించారు. జరిగిన సంఘటనకు కారకమైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చస్తున్నామన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారి పాలెంకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఉప్పల అమరనాత్‌ను పెట్రోల్ పోసి హత్య చేసిన విషయం యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను దిగ్భ్రాంతికి గురి చేసింది తన సోదరిని వేధిస్తున్నారు అని ప్రశ్నించిన పాపానికి రాజోలు జడ్పీ హైస్కూల్‌లో చదువుకుంటున్నా విద్యార్థి ట్యూషన్‌కి ఉదయం ఐదున్నర గంటల సమయంలో బయలుదేరి వెళుతుండగా కాపు కాసిన దుర్మార్గులు బాలుడిని అటకాయించి కాళ్లు చేతులు కట్టి పడేసి పెట్రోల్ పోసి అత్యంత పాశవికంగా తగల పెట్టడం జరిగింది.ఈ సంఘటనతో ఉలిక్కిపడిన ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకం ఇంతటి ఘోరాలకు పాల్పడుతున్న దుర్మార్గులకు సరైన శిక్షలు అమలు కాకపోవడం తోనే నేరస్తులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఇది దుర్మార్గులకు అలవాటు గా మారిపోయిందని ఈ రాష్ట్రంలో ఇలాంటి ఘటన లు సర్వసాధారణమై పోయిందని అంటూ ఆవేదన చెందుతూ....ఏదైతే నిన్న జరిగిన సంఘటన ఉందో దీన్ని తీవ్రంగా పరిగణిస్తూ నేడు తిరుపతి టౌన్ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్లో



వరకు వివిధ సంఘములు తో బీసీ కుల సంఘం నాయకులు కలిసి కొవ్వొత్తులతో ర్యాలీనీ నిర్వహించారు . ప్రధానంగా మేము కోరుకునేది ఒక్కటే ఎవరైతే ఆ బాలుడి మరణానికి కారకులు వున్నారో వారికి కఠినమైన శిక్ష అమలు చెయ్యాలని ప్రధానంగా ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నామని కోరుతూ ఈరోజు ఈ నిరసన కార్యక్రమంను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు జగన్నాధం, గాండ్ల మధు యాదవ ,సాయికుమార్ చేనేత, తిరుపతి జిల్లా వడ్డెర సంఘం నాయకులు, అమర్నాథ్ , విజయ్ కుమార్, శ్రీ రాములు, తేపల్లి శ్రీనివాస్, నరేష్ శ్రీరామ్ సిపిఎం, జయరామ్ రమణ, వెంకటేష్, లక్ష్మీపతి, సుబ్రహ్మణ్యం, గోవిందు, గురునాద్, గోపాల్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రైవేటు కళాశాలలకు దీటుగా పలమనేరు గురుకుల పాఠశాల



పలమనేరు, జూన్ 18, మనం న్యూస్ : 2022- 2023 విద్యా సంవత్సరానికి సంబంధించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పలమనేరు గురు కుల కళాశాలలో చదివిన టి.తనుజ,ఎం ఈ సిలో 1000 మార్కులకు 935 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తెలిపారు. అందుకు జగనన్న



ఆణిము త్యాలు కార్య క్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 50,000 రుల నగదు బహుమతి, మెడల్, మరియు ప్రశంసాపత్రాన్ని తీసుకున్నందుకు చాలా గర్వంగా ఉందని ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ తెలియజేశారు. విద్యా ర్థిని తనుజను కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి మరియు సిబ్బంది అభినం దించారు. ప్రస్తుతం ఆ అమ్మాయి చేయాలనే పట్టుదలతో ఉందని తెలిపారు.

## డేవిడ్ లెప్రసి ఆసుపత్రిలో కోలా ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు



ఏర్పేడు, జూన్ 19, మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలలో భాగంగా గత నాలుగు రోజులుగా పలుసేవా కార్యక్రమాలు శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో భాజపా కార్యకర్తలునిర్వహిస్తున్నారు. ప అన్నదానాలు, వృద్ధులకు పండ్లు పంపిణీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగానే సోమవారం ఏర్పేడు డేవిడ్ లెప్రసి హాస్పిటల్‌లో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో కోలా ఆనంద్ జన్మదిన వేడుకను నిర్వహించారు. సుమారు 50 మందికి పలు రకాల పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమంను కోలా ఆనంద్ ప్రారంభించారు. కార్యక్రమములో నియోజకవర్గ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల అధ్యక్షులు కొంగర మునస్వామి రెడ్డి, మండల ఇంచార్జ్ కుప్ప ప్రసాద్, ఓబీసీమోర్చా జిల్లా కార్యదర్శి మెండు బాల గురవయ్య, మండల ప్రధాన కార్యదర్శి గునకల వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షుడు బాలాజీ, మణి, చెంచు రెడ్డి, వినోద్, చెరుకునూరు వెంకటేశ్వర్లు, ఉమపతి, ధనశేఖర్, సుధాకర్, గోపి, రేణిగుంట మండల ప్రధాన కార్యదర్శి ఆర్కాడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమానం



చంద్రగిరి, జూన్ 19, మనం న్యూస్ : పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సేవ చేస్తున్న ఎంపీటీసీ అశ్విని ప్రవీణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పదవ తరగతి చదివిన విద్యార్థి, తల్లిదండ్రులు. చంద్రగిరి మండలంలోని నరశింగాపురం ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ,ఎంపీటీసీ అశ్విని ప్రవీణ్ కుమార్ ప్రశంసా పత్రం మరియు బహుమానం అందజేశారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, శ్రద్ధతో చదువుకుని ఉన్నత శిఖరాలను అవరోధించాలని. భవిష్యత్తులో డాక్టర్లు, శాస్త్రవేత్తలు, రాజకీయ నాయకులు, భారతదేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు ఉపదేశించారు. ఎంపీటీసీ అశ్విని ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు మెమెంటోలు అందజేసి. తన సొంత నిధులతో ఒక్కక్క విద్యార్థికి 2000 వేల రూపాయలు, మొత్తం 3 ముగ్గురికి రూ 60000/లు రూపాయలు విద్యార్థులకు బహుమానం ఇచ్చారు. అదేవిధంగా సర్పంచ్ చెంచు రత్నం శెట్టి ఒక్కక విద్యార్థికి వెయ్యి రూపాయలు చొప్పున. ముగ్గరికి మూడు వేల రూపాయలు విద్యార్థి తల్లిదండ్రులకు అందించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి, ఉపాధ్యాయులు కేశవులు రెడ్డి, అమరావతి, భాను, లత,దేవా, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



చిత్తూరు, జూన్ 19, మనం న్యూస్: సహకార సంఘ బ్యాంక్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరు నగరంలోని కొంగారెడ్డిపల్లి లో గల సహకార బ్యాంక్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జీవో నెంబర్ 151 అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 36 , 90 అమలు చేసి ఉద్యోగ భద్రత లేకుండా చేసిందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ కుండా తక్షణ బదిలీలు జరగాలని ఆదేశాలు జారీ చేయడం సమంజసం కాదన్నారు. 2016 నుండి రావాల్సిన హరియర్స్‌ను తక్షణం చెల్లించాలని, 2019 నుంచి పే- రివిజన్ స్కేల్ ప్రకారం జీతాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించని పక్షంలో జూలై నెల మూడవ తేదీన కలెక్టరేట్ వద్ద ,17 వ తేదీన విజయవాడలో భారీ ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిసిసి బ్యాంక్ సీఈఓ మనోహర్ గౌడ్ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ బ్యాంకు ఉద్యోగుల రాష్ట్ర నాయకులు రామరాజు, చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు తులసి పిల్లై, జిల్లా అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా నాయకులు చిరంజీవి రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, జయప్రకాష్, సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులతో జనసైనికుల పోరాటాలను ఆపలేరు



శ్రీకాళహస్తి, జూన్ 19, మనం న్యూస్ : ఎన్నిఅక్రమ కేసులు పెట్టినా , జైలు కు పంపినా ప్రజల కోసం జనసైనికులు చేసే పోరాటం ఆపలేరని జనసేన చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి పేర్కొన్నారు. సోమవారం జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జి కోటా వినుత తో పాటు శ్రీకాళహస్తి సబ్ జైలులో ఉన్న కోటా చంద్రబాబు ను పరామర్శించారు.కార్యక్రమం లో శ్రీకాళహస్తి మండల ప్రధాన కార్యదర్శి యద్దలపుడి శీను గారు,నాయకులు కుమార్, మహేష్, చిరంజీవి, చందు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీకి, సభ్యత్వానికి రాజీనామా




తిరుపతి, జూన్ 19, మనం న్యూస్ : గత రెండు దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీలో అనేక సేవలు చేస్తున్నా ఎదుగుదల శూన్యమని, ఇది ఆలస్యంగా గ్రహించానని, బిజెపి సీనియర్ నేత గుట్ట నాగరాజు రాయల్ ఆవేదనతో భాజాపాకు రాజీనామా చేస్తూ , సభ్యత్వానికి కూడా బాయ్ బాయ్ చెప్తున్నానని, తిరుపతి ప్రెస్క్లబ్లో లో మీడియా ముందు వెళ్ళగక్కారు. తనతో నడిచిన కమల నాదులు దండు ప్రభాకర్, రామ గోపి, శంకర్, కిషోర్ , సుధీర్ కుమార్ లతో కలిసి ముక్కుమ్మడిగా పార్టీకి స్వస్తి చెబుతూ భవిష్యత్తులో కాపునాడు ఆజ్ఞను శిరసావధిస్తూ ముందుకు నడుస్తామని విలేకరులకు తెలియజేశారు. బిజెపిలో ఎవరికి వారే హీరోలన్నారు. ఈ కమలదండులో హీరో అవుతా అనుకున్నాను, కానీ కుళ్ళు రాజకీయాలతో తనను జీరోగా మిగిల్చారన్నారు. రాజకీయాలైతే వదులుకోను కానీ జనానికి సేవ చేసే పార్టీలో కొనసాగుతానన్నారు.

## మారెమ్మ జాతరకు ఎమ్మెల్యేకి ఆహ్వానం



రేణిగుంట, జూన్ 19, మనం న్యూస్ : శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలంఅత్తూరు దళితవాడలో వెలిసిన మారెమ్మ జాతరను నిర్వహిస్తున్నారు. జాతరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ని సోమవారం అత్తూరు గ్రామస్తులు ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రూ.10000లు విరాళం అందజేసి జాతరను ఘనంగా నిర్వహించుకోమని జాతర హాజరవుతానని తెలిపారు.

## సురేష్ బాబు సమక్షంలో టిడిపిలో చేరిన యారబ్



కుప్పం, జూన్ 19, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి డాక్టర్ బిఆర్ సురేష్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన ఎన్టీఆర్ కాలనీ చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ యువ నాయకులు యారబ్ బాషా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగు దేశం పార్టీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## మొగిలి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు

బంగారుపాలెం, జూన్ 19, మనం న్యూస్: స్వయంగా వెలసి ఉన్న శ్రీ మొగిలి ఈశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం ఏడున్నర గంటల నుండి 9 గంటల వరకు ఆలయంలో సర్ప దోష నివారణ పూజలను ఆలయ వంశపా ధర్మకర్త ఎంబి విజయకుమార్ ఆలయ కార్యనిర్వాహణ అధికారి మునిరాజు ఆలయాన్ని శుభ్రపరచి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ అర్చకులు గంగాధరం. రెడ్డప్ప గురుకుల. దండుపాని గురుకుల. అష్టైశ్వర్య గురుకుల. స్వామియే శరణ గురువులు ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది ప్రత్యేక పూజలు అభిషేకరించి నిర్వహించారు. ఆలయానికి మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. బంగారుపాలెం. కేజీ సత్రం ఇందిరమ్మ కాలనీ. తుమ్మకప్ప. బొమ్మాయిపల్లి. జిల్లాలోని చిత్తూరు. పలమనేరు. వీకోట బైరెడ్డిపల్లి. తమిళనాడు కర్ణాటక రాష్ట్రం నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలకు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు ఆలయ సిబ్బంది కుమార్ .మధు. బాలాజీ. భక్తులకు పసుపు కుంకుమ అందజేశారు

## కలెక్టర్ చేతుల మీదుగా దినేష్ రెడ్డికి 50 వేలు బహుమానం



రామసముద్రం, జూన్ 19, మనం న్యూస్: రామసముద్రం మండలం దిన్నెపల్లె సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ లో 1000 మార్కులకు గాను 952 మార్కులు సాధించిన ఎస్ దివాకర్ రెడ్డి . విద్యార్థికి సోమవారం రాయచోటిలో జిల్లాస్థాయి ఆణిముత్యం కార్యక్రమంలో 50వేల రూపాయలు నగదు ఒక ప్రశంసా పత్రం మరియు మెడల్ ఇచ్చి ఆ విద్యార్థితోపాటు పాఠశాల ప్రిన్సిపల్ ఎం మునుస్వామి నాయక్, విద్యార్థి తల్లిదండ్రులను మరియు విద్యార్థికి కూడా సన్మానం జిల్లా కలెక్టర్ గిరీష చేతుల మీదుగా చేయటం జరిగింది. దివాకర్ రెడ్డి జిల్లా స్థాయి అవార్డు గ్రహించడం పాఠశాలకు మరియు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందానికి ఎంతో గర్వకారణం అని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తెలియచేసారు.

## బీజేపీ 9 ఏళ్ల పరిపాలనలో నిత్యావసర ధరలు పెంచారు

- మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్




కుప్పం, జూన్ 19, మనం న్యూస్ : కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో 6 లక్షల విద్యుత్ కనెక్షన్లు కరెంట్ ఇచ్చాం బీజేపీ ప్రభుత్వంలో కేవలం 19 వేల విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. అభివృద్ధి అంతా గుజరాత్‌కు వెళ్ళిపోయింది.. మన రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి లేదు4 ఏళ్ల వైసీపీ పాలనలో జైలుకు పోవడం, హత్యలు, ఆత్మహత్యలే జరిగాయిసీఎం జగన్ పేదల నోరు కొట్టారు.. జిల్లాకు చంద్రబాబు ఏమి చేశారు??పోర్టును తీసుకొస్తే చంద్రబాబు దాని ఆపారుబీజేపీ,టీడీపీ, వైసీపీ లు మన ప్రాంతానికి ఎటువంటి అభివృద్ధి చేయలేదు.. ద్రావిడ విశ్వవిద్యాలయంలో పీహెచ్డీలు అమ్ముకుంటున్నారు. కుప్పంలో లక్ష ఓట్ల మెజారిటీ చంద్రబాబుకు ఎలా వస్తుంది?? కుప్పంలో చంద్రబాబు ఏమి అభివృద్ధి పనులు చేశావ్?? రాబోయే ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం..కాపు అభ్యర్థి ఏపీ సీఎం అవ్వడం ఖాయం..రెండున్నర ఏళ్ల కాపు అభ్యర్థికి, ఒబిసికి చెందిన వ్యక్తికి రెండున్నర ఏళ్లు సీఎం గా ఉంటారు అని మాజీ కేంద్రమంత్రి చింత మోహన్ తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమానం

చంద్రగిరి, జూన్ 19, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ, బహుమతులను అందజేస్తున్నది అందులో భాగంగా చంద్రగిరి మండలం పనపాకం హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మొదటి బహుమతిగా రవికుమార్ కు 3000 రూపాయలు, రెండవ బహుమతిగా గేనేదివ్య, 2000 రూపాయలు, మూడో బహుమతిగా ధరణిలకు వెయ్యి రూపాయలను చంద్రగిరి యంపిపి హేమేంద్ర కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు భావితరాల భవిష్యత్తు కోసం మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆయన అన్నారు.ప్రతి విద్యార్థి క్లాసులో ఫస్ట్ రావాలని నిర్ణయంతో చదువుకోవాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి ఫలితాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆశీర్వదించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి,ద్వితీయ, తృతీయ, బహుమతులను విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ బాబు,తాహసిల్దారు శిరీష, డి,ఎల్ పి,ఓ, రూపరాణి,యంఎల్‌ఎ పిఎ,శ్రీనివాసులు,వైస్ ఎంపీపీ వెంకట రత్నం, నాయకులు అగరాల దేవా రెడ్డి,మణి యాదవ్, పానేటి చెంగ్రాయులు, కసా గోపాల్, నాగభూషణం, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి అభివృద్ధి పథకాలు

రామకుప్పం, జూన్ 19, మనం న్యూస్: రామకుప్పం మండలం శింగసముద్రం గ్రామపంచాయితీ కుప్పిగానిపల్లిలో సోమవారం ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సి. ఎం వై. ఎస్ జగనన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన అభివృద్ధి పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతికుటుంబానికి అందుతున్నాయాన్నారు గడపగడపకి కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదాని తెలుసుకొని గ్రామవాలంటీర్ సక్రమంగా పనిచేస్తున్నారా లేదాని తెలుసుకొని గడిచిన నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం నుండి వచ్చిన లబ్దివివారాలు పట్టికను అందజేశారు కొన్ని సమస్యలను అదికార్ల సమక్షంలో అక్కడిక్కడే పరిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల వై. సి. పి అధ్యక్షుడు బాబురెడ్డి ఎం.పి.పి సుబ్రహ్మణ్యం జడ్.పి.టి.సి నితిన్ కొకన్వీనర్ చంద్రారెడ్డి చంగారెడ్డి స్థానిక ఎం.పి.టి.సి సర్పంచ్ మరియు సచివాలయ సిబ్బంది వై.సి.పి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నేడు ఉదయం 7 గంటలనుండి మంగళవారం జీడీమాకులపల్లి గ్రామంలో గడపగడపకి మనప్రభుత్వం కార్యక్రమం జరుగుతుంది వై.సి.పి కుటుంబ సభ్యులు సంబంధిత అధికార్లు పాల్గొనాలని మండల వై.సి.పి అధ్యక్షుడు బాబురెడ్డి తెలియజేశారు.

# దమ్ముంటే నాపై పోటీ చేసి గెలువు



కాకినాడ, జూన్ 19 (మనం న్యూస్): కాకినాడలోజనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన విమర్శలపై వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. పవన్ చేసిన ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నానని అన్నారు. దమ్ముంటే పవన్ కాకినాడ నగరంనుంచి పోటీ చేసి తనపై గెలవాలని సవాల్ చేశారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పవన్ తనపై చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. పవన్ తన నియోజకవర్గంలో ప్రెస్ మీట్ పెట్టలేక కాకినాడ రూరల్‌లో సభ పెట్టాడని విమర్శించారు. పవన్ ఒక రాజకీయ వ్యభిచారి అని మండిపడ్డారు. జనసేన పార్టీని పవన్ ఎవరిని ఉద్ధరించేందుకు పెట్టాడని ప్రశ్నించారు. పవన్ వెనుక పార్టీలో ఎవ్వరూ లేరని ఎద్దేవా చేశారు. తను ఎమ్మెల్యేగా రెండు సార్లు విజయం సాధిస్తే.. పవన్ రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయాడని ద్వారంపూడి అన్నారు. తనను విమర్శించే స్థాయి పవన్‌కు లేదన్నారు. పవన్ పొలిటికల్‌గా జీరో అన్నారు. ప్యాకేజీ చాల్లేదని వారాహి ఎక్కి తిరుగుతున్నా వంటూ ద్వారంపూడి మండిపడ్డారు. సీఎంగా తాను చాలనని.. తన స్థాయి సరి పోదని మూడు నెలల క్రితం చంద్రబాబుకు మద్దతు పలికాడన్నారు. ఇంతలోనే కత్తిపూడి సభలో మాట మార్చాడని.. సీట్లు కుదరక తనను సీఎం చేయాలని అడుగుతున్నాడని పేర్కొన్నారు.కర్నాటకలో కుమారస్వామిలా కాచుకు కూర్చున్నావంటూ ఎద్దేవా చేశారు. ప్యాకేజీ కుదరక రోడ్లు పట్టుకుని తిరుగుతున్నావని మండిపడ్డారు. రాజకీయాల్లో కూడా హీరోగా నిరూపించుకోవాలని సవాల్ చేశారు. మార్చి 14న ఒక మాట.. జూన్ 18న ఒక మాట మాట్లాడ తావా? అంటూ పవన్‌పై ద్వారంపూడి మండిపడ్డారు. ఎవడో చెప్పిన మాటలు విని కోతిలా గంతులు వేయవద్దని ద్వారంపూడి హితవు పలికారు. బియ్యం వ్యాపారం తో రూ.15వేల కోట్లు తాను సంపాదించడం అబద్ధమని ద్వారంపూడి అన్నారు. తన వద్ద అంత డబ్బు ఉంటే పవన్‌ను కొనేస్తానన్నారు. పోర్ట్ నుంచి బియ్యం ఎగుమతులు పెరగడం ప్రభుత్వం చొరవేనన్నారు. తాను తల్చుకుంటే మీ బ్యానర్లను కట్టనివ్వనని హెచ్చరించారు. తనది డీ బ్యాచ్ అయితే పవన్ ది ఏ బ్యాచ్ అని అన్నారు. పవన్ కంటే తమకు తెగింపు ఎక్కువన్నారు. పవన్ మాదిరిగా మాటలు చెప్పనని.. చేతల్లో చూపిస్తానన్నారు. జన్మలో పవన్ తనను బేడీలు వేసి కొట్టలేడన్నారు. రాబోయే రోజుల్లో తానేంటో చూపిస్తానన్నారు. పవన్ విసిరిన ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నానని అన్నారు. దమ్ముంటే పవన్ కాకినాడ నుంచి పోటీ చేయాలని సవాల్ విసిరారు. తనను ఓడించడం పవన్ వల్ల కాదని.. తానే ఆయన్ను ఓడిస్తానన్నారు. కాకినాడ బహిరంగా సభలో పవన్.. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడిపై పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. 'ద్వారంపూడి నువ్వో డెకాయిట్.. కాకినాడను నువ్వు డ్రగ్స్ డెన్‌గా మార్చావు.. నువ్వు ఎలా గెలుస్తావో చూస్తా.. నీ నేర సామ్రాజ్యం నేలకూలుస్తా. నీకు రోజులు దగ్గర పడ్డాయి జాగ్రత్త.. నిన్ను, సీఎం జగన్‌ని రోడ్డుకీడ్చుతా..ఈ నాలుగేళ్లలో నీ కుటుంబం అక్రమ సంపాదన రూ.15వేల కోట్లు.. ఎక్కడైనా స్థలం కనిపిస్తే చాలు కబ్జాలకు పాల్పడడం, అడ్డొచ్చిన వారిపై దౌర్జన్యాలకు పాల్పడడం, గంజాయి సరఫరా, బియ్యం వ్యాపారంతో సంపాదించిన అక్రమార్జనతో బలిసి ఉన్నాడని అంటూ విమర్శలు గుప్పించారు. దీనిపై ద్వరంపూడి ఘాటుగా స్పందించారు. సింగిల్‌గా పోటీ చేస్తే సీట్లు రావు అంటూ చంద్రబాబుకు మద్దతు తెలిపి మూడు నెలలు కాకముందే యూటర్న్ తీసుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ మధ్యలోనే మూడుసార్లు చంద్రబాబును కలిశారని విమర్శించారు. సీట్లు కుదర్లేదని... ప్యాకేజీ బేరం సరిపోలేదని ఆరోపించారు. అందుకే ఇప్పుడు తనకు సీఎం పదవి కట్టబెట్టాలని అడుక్కుంటున్నారని సెటైర్లు వేసారు. కర్ణాటకలో కుమారస్వామిలా 30,40 సీట్లు తీసుకొని దొడ్డిదారిన సీఎం అవుదామని గోతికాడ నక్కలా చూస్తున్నావని ఘాటుగా విమర్శించారు. తమ ప్రభుత్వంలో లోపాలు ఉంటే విమర్శించవచ్చు కానీ.. ప్యాకేజీ అనుకూలంగా ఉన్నప్పుడు ఓ మాట.. లేనప్పుడు మరో మాట మాట్లాడటం సరిగాదన్నారు. అందుకే పవన్ రాజకీయంగా జీరో అని విమర్శిం చారు. ప్రశాంతంగా ఉన్న కాకినాడ నగరంలో తన ఫ్యామిలీ దౌర్జన్యాలు చేస్తోందన్న విమర్శపై కూడా ద్వారంపూడీ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. తాను కబ్జాకోరు, రౌడీని అయితే మూడుసార్లు పోటీ చేస్తే ప్రజలు రెండుసార్లు ఎందుకు గెలిపించారని ప్రశ్నించారు. తన సామాజిక వర్గం తక్కువగా ఉన్నప్పటికీ అన్ని సామాజిక వర్గాలు తనను గెలిపించారన్నారు. ఈ విషయంలో తాను హీరోనని అన్నారు. అలా పవన్ కల్యాణ్ విజయం సాధించగలరా అని సవాల్ చేశారు. తనలా గెలవడం పవన్‌కు సాధ్యం కాదన్నారు. పరిటాల రవి లాంటి వాళ్లు గుండు కొట్టించారని.. తుపాకులతో నడిరోడ్డుపై తిరిగింది పవనే అన్నారు. తాము ఎప్పుడూ గన్స్ పెట్టుకొని తిరగలేదన్నారు. పవన్ ఎక్కడ నిలబడినా అవమానం తప్పదని హెచ్చరించారు. ప్రజల్లోకి వచ్చి ఎమ్మెల్యే అవుదామని.. సీఎం అవుదామంటే పవన్ వల్ల కాదన్నారు. భూకబ్జాలు, దొంగనోట్లు ముద్రించామని నిరూపించాలని సవాల్ చేశారు ద్వారంపూడి. తాగి తాను ఎప్పుడూ జనసేన నాయకులను తిట్టలేదన్నారు. అసలు తాగే అలవాటు తనకు లేదన్నారు. ఎవడో కోతి చెబితే కోతి గెంతులేయవద్దన్నారు. ఒకటి రెండుసార్లు పరిశీలించి విమర్శలు చేస్తే మంచిదన్నారు. రైస్ వ్యాపారమే కాకినాడలో 15వేల కోట్లు లేదన్నారు. పవన్ కు ఉన్న అవగాహన ఏంటీ అని ప్రశ్నించారు. జగన్ సీఎం అయ్యాక ఎగుమతి స్థాయి పెరిగిందన్నారు. ఇక్కడ ఖర్చు తక్కువ కాబట్టి కాకినాడ నుంచి ఇతరరాష్ట్రాల నుంచి బియ్యం ఎక్స్‌పోర్ట్ అవుతుందన్నారు. తన వద్ద 15వేల కోట్లు ఉంటే చంద్రబాబు కంటే ముందే పవన్‌ను కొనేసేవాడినన్నారు.

## వెయ్యి సంవత్సరాలు మనుగడ ఉండేలా వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణం

శ్రీకాళహస్తి, జూన్ 19, మనం న్యూస్: శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులను దేవాదాయ శాఖ రాష్ట్ర స్థపతి పరమేశ్వరప్ప శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం బేస్ లెవెల్‌లో జరుగుతున్న రాతి కట్టడం నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఆలయ ఇంజనీరింగ్ అధికారులకు రాతి కట్టడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఆలయ నిర్మాణానికి పాత రాతిబండలను నాణ్యత ప్రమాణాలు కనుగుణంగా ఉంటేనే వాడాలని సూచించారు.. ఆయా దశల నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. అదేవిధంగాఊరందూరు గ్రామంలో వెలిసి ఉన్న పురాణ ప్రసిద్ధమైన శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో 30 లక్షలు జీర్ణోదరణ ఆధునికరణ పనులను కూడా పరిశీలించి దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వరప్ప మాట్లాడుతూ మరో వెయ్యి సంవత్సరాలు మనుగడ ఉండేలా ప్రాచీన శిల్పకళా డిజైన్ లో పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆలయాన్ని సాధ్యమైనంత తొందరగా పూర్తిచేసే దిశగా పనులు సాగుతున్నాయి అని అన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో పలు ఆలయాల్లోనూ ఆధునికరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. శ్రీకాళహస్తీశ్వరాలయ లో లీకేజీల నివారణకు సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించ మన్నారు.ట్రస్ట్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ పురాణ ప్రసిద్ధమైన ప్రసన్న వరదరాజు స్వామి ఆలయాన్ని ఆధునిక పద్ధతిలో ప్రాచీన శిల్పకళా వైభవం ఉట్టిపడే విధంగా పునర్నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ధనుర్మాసం నాటికి ఆలయ నిర్మాణం పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ పరిశీలనలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్న,డి శ్రీనివాసులు రెడ్డి ఏఈ కిషోర్ కుమార్, ప్రతాప్,పవన్ కుమార్, రాజేశ్వరి,శోభ రాణి వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రసాద్, బాలాజీ, అసిస్టెంట్ సపతి, కుమార్, మరియు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రుయాకు ఎండోస్కోపి పరికరాలు వితరణ

తిరుపతి, జూన్ 19, మనం న్యూస్ : ఎస్వీ వైద్య కళాశాల పూర్వ వైద్య విద్యార్థులు రుయా ఆస్పత్రికి చెవి, ముక్కు మరియు గొంతు విభాగమునకు ఎండోస్కోపిక్ పరికరాలను వితరణ చేశారు. సోమవారము ఎస్‌వి వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు 2004 సంవత్సరంలో ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసిన వైద్య విద్యార్థులు అందరం కలిసి 2004 సంవత్సరం విద్యార్థుల తరఫున మేము కళాశాలకి సుమారు మూడు లక్షలు రూపాయలు విలువ కలిగిన ఎండోస్కోపిక్ పరికరాలను ఈరోజు వితరణ. రుయా ఆసుపత్రికి ఇలాంటి కార్యక్రమాలను పూర్వ వైద్య విద్యార్థులు ఒక్కొక్క డిపార్ట్మెంట్కు అందించినట్లయితే పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి వీరి యొక్క సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా రుయా సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు తెలిపారు. నిరంతరం వైద్య కళాశాలకు, రుయా ఆసుపత్రికి మా యొక్క తోడ్పాటును అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామని డాక్టర్ మారుతి శంకర్ తెలిపారు. ఇందులో భాగంగా చెవి ముక్కు గొంతు సంబంధించిన వైద్య విభాగం నందు రోగికి మెరుగైన ఎండోస్కోపీ యూనిట్స్ ఎండోస్కోపీనట్స్ మూడు మూడు యూనిట్స్ ని డొనేట్ చేయడం జరిగింది అని అన్నారు . దీనివలన రోగికి చెవి ముక్కు గొంతు సమస్యలు ఉన్న వెంటనే మెరుగైన వైద్యం అందించడానికి ఎంతో గాను దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ , రుయా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు , రుయా హాస్పిటల్ సి.ఎస్ఆర్.ఎంఓ. డాక్టర్ లక్ష్మానాయక్, ఏ.ఆర్. ఎం. ఓ. డాక్టర్ యువ, అవినాష్ రెడ్డి, చెవి ముక్కు గొంతు విభాగాధిపతి, డాక్టర్ వెంకట సుబ్బయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజ్యలక్ష్మి, 2004 బ్యాచ్ పూర్వ వైద్య విద్యార్థులు డాక్టర్ మారుతి శంకర, డాక్టర్ పుష్ప రాజ్, డాక్టర్ వినాయక్, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ తేజ డాక్టర్ షమీం డాక్టర్ మధులిక డాక్టర్ హరిత మరియు ఎస్ వి వైద్య కళాశాల పి ఆర్వో వీర కిరణ్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్తులపై ప్రకటనలు, ఫ్లెక్సీలు నిషేధం

- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూన్ 19, మనం న్యూస్: స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా ప్రభుత్వ ఆస్తులయందు ప్రకటన బోర్డులు, ఫ్లెక్సీలు, గోడ పత్రాలు నిషేధించడమైనదని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా ప్రజా ఆస్తులు, వాహన, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయము కలిగించు విధముగా వాల్ పోస్టర్లును అతికించుట, అశ్లీల వాల్ పోస్టర్లను గోడలపై అతికించుట, ప్రకటన బోర్డులు రోడ్డుకు అడ్డముగాను, ఆర్చీలు నిర్మించుట, బ్యానర్లు రోడ్డుకు అడ్డముగా కట్టుట, విచ్చల విడిగా గోడలపై, దేవాలయాలపై, స్మశాన గోడలపై, రోడ్లపైనున్న వృక్షములకు, పబ్లిక్ ఆస్తుల భవనాలకు, కాంపౌండు గోడలపై, సెంటర్ మీడియ, రోడ్డు కూడలి నందు, కరెంటు స్తంభములపైన, ఇతరత్రా పబ్లిక్, ప్రైవేటు స్థలములలోను పై తెలిపన చట్టములకు విరుద్ధముగా ప్రకటనలు చేయుట నిషేదించడమైనదని కమీషనరు హరిత తెలిపారు. ఎ.పి.ఎం.సి చట్టం 1955 ప్రజా ఆస్తుల పరిరక్షణ చట్టము 1984ల ప్రకారము ప్రజల ఆస్తులకు భంగము కలిగించుట పబ్లిక్ స్థలములలోని ప్రకటనలు చేయుట చట్టరీత్యా నేరమని, ఈ విషయముపై ప్రకటన దారులకు తెలియజేస్తూ పై చట్టములకు విరుద్ధముగా ఏదైని ప్రకటనలు చేసినచో మొదట విడతగా నగరపాలక సంస్థ ఏలాంటి నోటీసులు ఇవ్వకుండనే సదరు ప్రకటనలు తొలగించబడునని, రెండవ సారి ఈ విధముగా చేయు ప్రకటన దారులపై ప్రజా ఆస్తుల పరిరక్షణ చట్టము, 1984 ప్రకారము క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సదరు బ్యానర్లు, పోస్టర్లు, రాజకీయ, ఏ ఇతర మత సంబంధమైన పోస్టర్లు, ఫ్లెక్సీలు నగరపాలక సంస్థచే తొలగించి అందులకు అగు ఖర్చును ప్రింట్ చేయు సంబంధిత వ్యక్తుల నుండి చట్టరీత్యా రాబట్టుబడునని, గౌరవ కోర్టు నందు ప్రాసిక్యూషన్ చేయబడునని కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు.



## చీకిలబైలులో తీవ్ర ఉద్రిక్తత...

- సచివాలయం ప్రారంభంలో పాటించని ప్రోటోకాల్
- గ్రామ సర్పంచికి సమాచారం ఇవ్వకుండా డ్రామా
- అధికారులు, ఎమ్మెల్యే తీరుపై ఆందోళనకు దిగిన జనసేన, టీడీపీ నాయకులు



మదనపల్లి క్రైమ్, జూన్ 19, మనం న్యూస్: సచివాలయ ప్రారంభోత్సవానికి మండల అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని, స్థానిక సర్పంచ్ ప్రభాకర్‌కు సమాచారం ఇవ్వలేదన్న కారణంతో జనసేన రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి తెలుగుదేశం నాయకులతో కలిసి మదనపల్లి-బెంగళూరు హైవే రోడ్డుపై బైఠాయించి సోమవారం ఆందోళన, నిరసన కార్యక్రమం చేపట్టారు.. ప్రారంభోత్సవానికి వస్తున్న ఎమ్మెల్యే నవాజ్ తీరును నిరసిస్తూ నిరసన చేపట్టిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను డిఎస్పి కేసప్ప ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టుల్లో భాగంగా అదుపులో తీసుకొని మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్‌కు తరలించారు.. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ రామ్ దాస్ చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగూర్ వల్లి, గిరీష్, హరి, బాలు, టీడీపీ నాయుకులు పాల్గొన్నారు.

## తట్టివారిపల్లెలో అదిరిపోయేలా ఏర్పాట్లు

- ఘనంగా సచివాలయం ప్రారంభం
- భారీ గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం



కురబలకోట, జూన్ 19, మనం న్యూస్ : మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష సోమవారం రూరల్ మండలంలో ఆరు సచివాలయ ప్రారంభాలను ఒకే రోజు గావించారు. వీటిలో అన్నిటికన్నా మదనపల్లి దగ్గరున్న తట్టివారిపల్లి గ్రామ సచివాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి భారీ గజమాలను సమర్పించారు. మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ తట్టి శారదా శ్రీనివాసుల రెడ్డి, ఆ గ్రామ ఏకగ్రీవ ఉత్తమ సర్పంచ్ తట్టి దీప వేమారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తట్టివారిపల్లిలో పండుగలా సాగింది. మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత సిటిఎం సచివాలయాన్ని సర్పంచ్ బండపల్లి ఈశ్వరమ్మ అక్కులప్ప, ఎంపీపీ రెడ్డెమ్మ వెలుగు చంద్ర ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆ తర్వాత దుబ్బిగానిపల్లి తదనంతరం తట్టివారిపల్లిలో ఎంతో అట్టహాసంగా సచివాలయ భవనాన్ని సర్పంచ్ సిద్దల దీప వేమారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. వందల మంది ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు,సిబ్బంది పాల్గొన్నారు. సిద్దల వేమారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ తట్టి శారదమ్మ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో భారీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు. విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆపై ఘనంగా ఏర్పాట్లు గావించినందుకు సిద్దల దీప వేమారెడ్డి దంపతులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ, జనాదరణ కలిగిన నాయకులు ఉంటే కార్యక్రమాలు కూడా ఇలానే ఘనంగా జరుగుతాయని ఎమ్మెల్యే ప్రత్యేకంగా వారిని ప్రశంసించడంతో పాటు మెచ్చుకున్నారు.

# మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణ పనులకు కమిటీని ఏర్పాటు చేస్తాం

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలానీ సమూన్

నంద్యాల ప్రతినిధి, జూన్ 19, మనం న్యూస్ : ఓర్వకల్లు – మిడుతూరు మండలాలలో నిర్మించనున్న మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణ పనులకు సంబంధించి సర్వే పనులు ప్రాథమిక దశలోనే వున్నాయని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలానీ సమూన్ వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో స్పందన కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి, శ్యాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధారెడ్డి కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. మల్లికార్జున రిజర్వాయర్ వద్దు.. మా పొలాలు మాకు ముద్దు అన్న నినాదాలతో సంబంధిత మండలాల గ్రామాల రైతులు వైఎస్ఆర్ సెంటినరీ హాల్ ముందు ప్రధాన రహదారిలో గని, శకునాల, చింతలపల్లి, సున్నంపల్లి తదితర గ్రామాల రైతులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ దాదాపు 16 టియంసిల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించనున్న మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణ పనులకు సంబంధించి సర్వే పనులు ప్రాథమిక దశలోనే వున్నాయని రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఇందుకు సంబంధించి సర్వే పనులు జరుగుతున్నాయని







ఎక్కడ నిర్మించాలన్నది ఇంకా ఖరారు కాలేదని కలెక్టర్ తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణ పనులకు సంబంధించి ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి స్థానిక రైతులు, ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పిస్తామని కలెక్టర్ రైతులకు వివరించడతో రైతులు ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి. ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరమణయ్య, ఎస్ఆర్బిసి ఈఈ శుభకుమార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో పెట్రేగిపోతున్న అరాచక శక్తులు



నంద్యాల ప్రతినిధి, జూన్ 19, మనం న్యూస్ : బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామం ఉప్పాలవారి పాలెంలో 10వ తరగతి విద్యార్థి అమర్నాద్ పై పెట్రోల్ పోసి హత్య చేసిన వైసీపీ నాయకుడు వెంకటేశ్వరరెడ్డితో పాటు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగేళ్ళ జగన్ ప్రభుత్వ హయాంలో దళితులపై, ఆదివాసీలపై, బలహీన వర్గాలపై, మహిళలపై, విద్యార్థినీలపై విపరీతంగా దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరాచక, గూండా పాలన సాగుతుందని విమర్శించారు. వైసీపీ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి, అతని అనుచరులు చాలా దుర్మార్గంగా పదవ తరగతి విద్యార్థి అమర్నాద్ పై పెట్రోల్ పోసి సజీవ హత్య చేశారని అన్నారు. తన అక్కను వేదిస్తున్న వెంకటేశ్వరరెడ్డిని ఎదిరించడం కారణంగానే అమర్నాద్ బలైపోయాడని అన్నారు. అమర్నాద్ ను హత్య చేసిన వెంకటేశ్వరరెడ్డి, అతని అనుచరులను కఠినంగా శిక్షించాలని, అమర్నాద్ కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## రోడ్డు కోసం స్పందనలో వందల సంఖ్యలో అర్జీలు



హోళగుంద, జూన్ 19, మనం న్యూస్ : హోళగుంద–ఆదోని వయా హెబ్బటం రోడ్డు నిర్మాణం చేపట్టాలని సోమవారం నాడు తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ప్రజలు వందల సంఖ్యలో తరలివచ్చి అర్జీలు సమర్పించారు. గత రెండు రోజుల నుంచి రోడ్డు కోసం ఏర్పాటుచేసిన జేఏసీ హోళగుంద మండలంలోని ప్రతి ఒక్కరూ స్పందనలో అర్జీ సమర్పించాలని కోరారు. వారి కోరికను మన్నించి ప్రజలు స్వచ్ఛందంగా వందలాది మంది తరలివచ్చి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం నందు అర్జీలు రిజిస్టర్ చేయించారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ, స్వచ్ఛందంగా స్పందన కార్యక్రమంలో అర్జీ పెట్టేందుకు తరలివచ్చిన అశేష జన వాహిని కి ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముందు ముందు చేసే కార్యాచరణలకు ఇదే తరహాలో పెద్ద సంఖ్యలో ప్రతి ఒక్కరూ హాజరై జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ప్రతి ఒక్క కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా తరువాతి కార్యాచరణలో భాగంగా బుధవారం నాడు అనగా ఈనెల 21 వ తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయానికి ళగుంద నుండి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ర్యాలీ లో యువత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు

ములకలచెరువు, జూన్ 19, మనం న్యూస్ : తంబళ్లపల్లె మండల కేంద్రంలోని అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి తరలి వచ్చిన రోగులకు అపోలో ఫార్మసీ వైద్య సిబ్బంది బిపి, షుగరు పలు రోగాలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ వెంకటరామయ్య పలువురు రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల ద్వారా రక్త పరీక్షలు నిర్వహించుకొని అందుకు తగ్గట్లు వైద్యం పొందాలని సూచించారు. ప్రజలు వ్యక్తిగత పారిశుద్ధ్యం, పరిసరాల శుభ్రత, శుభ్రమైన తాగునీరు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే స్థానికంగా గల ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్యం పొంది సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అపోలో ఫార్మసీకి చెందిన మందులను ప్రదర్శనగా ఉంచి మారుమూల గ్రామాల లోని రోగులకు నాణ్యమైన మందులు సరసమైన ధరలకు అందించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించడం హర్షనీయమని అపోలో ఫార్మసీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట రామయ్యతోపాటు అపోలో ఫార్మసీ సిబ్బంది, రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం చేస్తాం

- జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి




నంద్యాల ప్రతినిధి, జూన్ 19, మనం న్యూస్ : నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి 115 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావతం కాకుండా చూడాలని, స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా సివిల్ తగాదాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఫిర్యాదులపై అదికారులు తీసుకున్న చర్యలను జిల్లా కార్యాలయానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, ప్రతి సోమవారం ప్రతి పోలీసు స్టేషన్ సర్కిల్ ఆఫీసులలో డి.ఎస్.పి ఆఫీసులలో స్పందన కార్యాక్రమం నిర్వహించి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం ధేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకటరాముడు ,స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సంతోష్, సీఐ దస్తగిరి బాబు, దిశ పోలీసు స్టేషన్ ఎస్ఐ దనమ్మ పాల్గొన్నారు.

## రేమట గ్రామానికి రోడ్డు వేయకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తాం






కల్లూరు, జూన్ 19, (మనం న్యూస్) : కర్నూలు మండలం రేమట గ్రామానికి రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ, ఆ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అధికారులు స్పందించక పోతే రోడ్డు దిగ్బంధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు అధ్యక్షత వహించారు. గ్రామ ప్రజలు చేసిన ఈ ధర్నా కార్యక్రమాలకు మద్దతు తెలియజేయడానికి వచ్చిన సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్, ఆర్వీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవి కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాజీ ఎంపీటీసీ రాఘవరెడ్డి గ్రామ సర్పంచ్ పెద్ద వెంకన్న సిపిఎం మండల కార్యదర్శి ఉసెనయ్య రేమట కిష్టప్ప ఊరు వాకిలి వెంకటేశ్వర్లు మాదాసి కురువ నాయకులు సుంకన్న తదితరులు మాట్లాడరు. రేమట గ్రామం కర్నూలు జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో 15 కిలోమీటర్ల దూరంలో ఉందని, అలాంటి గ్రామా రోడ్డు పూర్తిగా దెబ్బతిని సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు దెబ్బతిని సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి వేయకపోవడం కారణంగా ఆ గ్రామంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, గర్భిణీ స్త్రీలు సకాలంలో హాస్పటల్ చేరుకోక మధ్యలోనే పురుడు పోసుకున్న సందర్భాలు ఉన్నాయని, కొంతమంది గర్భిణీ స్త్రీలు మరణించిన సందర్భాలు ఉన్నాయని, గ్రామ ప్రజలు అనేకమంది ప్రమాదాలకు గురై కాళ్లు చేతులు విరగ కొట్టుకున్న పరిస్థితులలో ఆ రోడ్డు ఉందని, విద్యార్థులు సకాలంలో కాలేజీలకు చేరలేకపోతున్నారని, ఈ సమస్య గురించి గ్రామ సచివాలయం అధికారుల నుండి మొదలుకుని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే వరకు అందరికీ విన్నవించారని అయినా వారు స్పందించకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలతో కలిసి కలెక్టర్ కార్యాలయం దిబ్బంధం చేస్తామని అనేక ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిం చారు. అనంతరం కలెక్టర్కి వినతిపత్రం అందజేశారు కలెక్టర్, స్పందిస్తూ 15 రోజుల్లో మీ గ్రామాన్ని సందర్శించి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్, స్పందనకు గ్రామ ప్రజల హర్షం వ్యక్తం చేశారు. మా సమస్య మీరు చెప్పిన సమయానికి పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో జరిగే అన్నింటికీ మీరే బాధ్యత వహిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి గుడి శేఖర్ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అంజి ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అమర్ గ్రామ ప్రజలు గోకారి భాస్కర్ రెడ్డి బాబు రెడ్డి చిన్న రాజు వెంకటేశు ఎం ప్రసాదు హనుమంతు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య యాత్ర ప్రారంభ కార్యక్రమం





- టీడీపీ పత్తికొండ ఇంచార్జ్ కే.ఈ శ్యాం కుమార్

పత్తికొండ, జూన్ 19, (మనం న్యూస్) : పత్తికొండ నియోజక వర్గ రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండ నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ కే.శ్యాం కుమార్ మంగళగిరి లోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపీ కార్యాలయం లో జరిగిన ''భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య యాత్ర'' ప్రారంభ కార్యక్రమంలో టీడీపీ పత్తికొండ ఇంచార్జ్ కే.ఈ శ్యాం కుమార్ పాల్గొనడం జరిగింది. మంగళగిరి పార్టీ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి వర్యులు, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మహానాడులో ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' ప్రచార కార్యక్రమం ''భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య యాత్ర'' ప్రారంభ కార్యక్రమం సందర్భంగా, టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ రాష్ట్ర విస్తత స్థాయి సమావేశంలో పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కే.ఈ. శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తు కు ఇవ్వగలిగే శక్తి కేవలం టీడీపీ పార్టీకే ఉందని, రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తరువాత ఒట్టి చేతులతో ఆంధ్రప్రదేశ్ వేరైన తరువాత కూడా 2014 నుండి 2019 ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్రానికి వెన్నెముక లాంటి పోలవరం ప్రాజెక్ట్, రాష్ట్ర భవిష్యత్తు ఆధార పడ్డ రాష్ట్ర రాజధాని అమరావతిని శరవేగంగా అభివద్ధి దిశలో నడిపించి భావి తారాల కు వెలుగు నిచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ను తీర్చి క్రమంలో అభివద్ధి ని పరుగులు పెట్టించిన ఘనత టీడీపీ పార్టీకే దక్కిందని తెలియజేశారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ ను అభివద్ధి చెందిన రాష్ట్రముగా ప్రజల చేతిలో పెట్టిండేవాడినని ఇప్పటికైన ప్రజలు అర్థం చేసుకొని 2024 ఎన్నికల్లో టీడీపీ పార్టీని గెలిపిస్తే ఆంధ్ర ప్రదేశ్ ప్రజల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తానని అందుకోసమే భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రజల ముందుకు వచ్చే టీడీపీ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని తెలియజేశారు. ప్రతి నియోజక వర్గం లోను భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో చైతన్య యాత్రలు ప్రారంబించాలని పార్టీ అభ్యర్థులను కార్యకర్థలను అదేశించారు. అదేవిధంగా టీడీపీ ఫార్ డెవలప్మెంట్, అన్నదాత సంరక్షణ, బీసీ ప్రొటక్షను ఆక్ట్, ఇంటింటికి నీరు, యువ గళం, పూర్టురిచ్, ఈ కార్యక్రమాలన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ లు పార్టీ కార్యకర్థలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా రోగులకు, గర్భిణులకు బ్రెడ్లు, పండ్లు
- పంపిణీ చేసిన ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డి.యస్.బాషా



హోళగుంద, జూన్ 19, మనం న్యూస్ : రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా హోళగుంద మండలంలో ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డిఎస్. బాష తన స్వగహం నందు పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు, గర్భిణులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్ భాష మాట్లాడుతూ... రాబోయే కాలంలో కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని, కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైఎస్సార్సీపీ పార్టీలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, బిజెపి పాలనలో దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివద్ధికి నోచుకోలేదని తెలిపారు. ప్రజా సంక్షేమం, దేశాభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజలు ఈ విషయాన్ని గ్రహించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగయ్య, ఇబాదుల్లా, అరిఫ్, జంపన్న గౌడ్, మార్ల మడికి వెంకటేష్, అహద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలు నగదు పురస్కారం

- దేశంలోనే ఆంధ్రప్రదేశ్ విద్యా పథకాలు ఆదర్శనీయం
- ప్రధానోపాధ్యాయులు సలీం భాష



నందికొట్కూరు టౌన్, జూన్ 19, (మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలోని స్థానిక కోటవీధి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం చెప్పటిన '' జగనన్న ఆణిముత్యాలు'' నగదు పురస్కారం పాఠశాల స్థాయి కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సలీం బాషా సభాధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ మద్దిలేటి అచారి, 15 వ వార్డు వైఎస్సార్సీపీ యువ నాయకులు బ్రహ్మయ్య ఆచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సలీం భాష మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి విద్యాభివద్ధిలో బాగంగా వినూత్న పథకాలను ప్రవేశ పెట్టి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నారని కొనియాడారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం నుండి ''జగనన్న ఆణిముత్యాలు'' పేరుతో రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గం పాఠశాల స్థాయిలో గత ఏడాది పదవ తరగతి లో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం అందజేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఇంతకుముందు లేని విధంగా నగదు పురస్కారాలను విద్యార్థులకు అందించడం గొప్ప విషయం పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం జగనన్న ప్రభుత్వం ఎంతగానో కషి చేస్తుంది. అందుకు ముఖ్యమంత్రి జగనన్నకు విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్పందన అర్జీదారులకు అన్నదానం



నంద్యాల ప్రతినిధి, జూన్ 19, మనం న్యూస్ : రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం స్పందన అర్జీదారులకు అన్నదానం నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి షాషావలి సహకారంతో దాదాపు 250 మంది అర్చిదారులకు జిల్లా అధికారులు రఘురాం (గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్), మైనింగ్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అర్జిదారులకు ఆహారం పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల కోశాధికారి నాగేశ్వరరావు నంద్యాల మండల బ్రాంచ్ నాయకులు సోహెల్ డీఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహనులకు సముచిత స్థానం టిడిపికి కృతజ్ఞతలు

తిరుపతి ప్రెస్ క్లబ్, జూన్ 19, మనం న్యూస్ : మొదటిసారిగా తిరుపతి పార్లమెంట్ డివిజన్ బీసీ శాలివాహన సాధికారిక సమితి అధ్యక్షుడిగా తనకు పదవిని కట్టబెట్టిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆముదాల తులసీదాస్ వెల్లడించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం మీడియా ముందు శాలివాహన కమిటీ మెంబర్లు పొన్న రవికుమార్, ధనలక్ష్మి, వాణి, రాజేష్ తదితరులతో కలిసి తులసి దాస్ మాట్లాడుతూ నేటి రాష్ట్ర పాలక పార్టీ గొప్పలు చెప్పుకోవడమే కానీ శాలివాహనులకు సరైన న్యాయం చేయలేదని విమర్శించారు. 2024 ఎన్నికల్లో శాలివాహనులంతా ఏకమై తెలుగుదేశీ పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులతో సమావేశం



కర్నూలు సిటీ, జూన్ 19, మనం న్యూస్ : కర్నూల్ నగరంలోని సంతోష్ నగర్ దగ్గర ఉన్న గీతా ముఖర్జీనగర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఇందిరమ్మ గహ తప్పిదారుల సమావేశంకి అధ్యక్షులు కార్యదర్శి నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ పార్టీ నగర కార్యదర్శి పి రామకష్ణారెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగర సమీపంలో ఉన్న జగన్నాథ్ గట్టులో ఇందిరమ్మ గహాలు దాదాపుగా 84 31 గహాలు నిర్మాణం చేపట్టి దాదాపుగా 14 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటిదాకా పూర్తి కాకపోవడం చాలా దారుణమని నగరంలోని సొంత ఇల్లు లేని వారి పక్షాన నిలబడి కమ్యూనిస్టు పార్టీ గత పది రోజులుగా ఆందోళన చేస్తున్న భవిష్యత్తులో చేసే పోరాటాలలో లబ్ధిదారులందరూ కలిసి రావాలని జూలై 10 వ తారీఖున కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నా లో పాల్గొనాలని పాల్గొనాలని వారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు పిలుపునిచ్చారు ఇప్పటికైనా అధికార వైయస్సార్ ప్రభుత్వం తక్షణమే లబ్ధిదారులకు నిర్మాణం పూర్తయినటువంటి, టిడ్కో గహాలు అసంపూర్తిగా మిగిలిపోయిన ఇందిరమ్మ గహాలను తక్షణ పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ నగర సహాయ కార్యదర్శి మహేష్ నగర కార్యవర్గ సభ్యులు ఎం. బిసన్న శేఖర్ నాయకులు బాలస్వామి రామచంద్ర భాష సోఫియా నాగేష్ అమ్మఆశ బేగం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో కొన్ని వినతులు



కర్నూలు సిటీ, జూన్ 19, మనం న్యూస్ : గోనెగండ్ల మండలం కుర్నూరు గ్రామ నివాసి కె. లక్ష్మి , నాకు సర్వేనెంబర్ 135 లో ఏడు ఎకరాల 70 సెంట్లు భూమి కలదు. ఆన్లైన్లో నా పేరు కు బదులుగా వేరే వారి పేరు నమోదు చేశారు వారి పేరును తొలిగించి నా పేరు నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఓర్వకల్లు మండలం బొడ్డువారిపల్లి గ్రామ నివాసి జి. మరియమ్మ నాకు సర్వే నంబర్ 99/3బి లో రెండు ఎకరాల భూమి కలదు ఈ భూమిని 1985వ సంవత్సరంలో ఇందిరమ్మ గహాల కొరకు గాను ప్రభుత్వం వారు ఒక్క ఎకరా భూమిని తీసుకున్నారు, కానీ మిగులు భూమి అర్ధ ఎకరా మాత్రమే ఆన్లైన్లో నమోదు చేశారు. అలా కాకుండా ఎకరా భూమిని ఆన్లైన్లో నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దేవనకొండ మండలం కుంకనూరు గ్రామ నివాసి ఎండి లక్ష్మీదేవి, నాకు సర్వే నెంబర్ 437లో ఒక ఎకరా సాగు భూమి కలదు నా భూమిని గ్రామంలోని వేరే వారు ఆక్రమించుకొనుచున్నారు న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. ఎమ్మిగనూరు మండలం పెసలదిన్నె గ్రామ నివాసి ఏ.సామేల్, నాకు సర్వేనెంబర్ 87/సి లో 75 సెంట్ల సాగు భూమి కలదు. నా భూమిని పొరపాటున వేరే వారి పేరును ఆన్లైన్లో నమోదు చేశారు అలా కాకుండా నా పేరుపై నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

## బీజేపీ నిరంకుశ పాలనకు చరమగీతం

- మరోసారి ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సాభాగ్యం
- డీసీసీ అధ్యక్షుడు జే.లక్ష్మి నరసింహ



నంద్యాల ప్రతినిధి, జూన్ 19, మనం న్యూస్ : దామోదర సంజీవయ్య భవన్ నందు ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నంద్యాల డిసిసి అధ్యక్షులు జే. లక్ష్మి నర సింహ యాదవ్ అనంతరం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం కంపాషన్ సొసైటీ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేశారు. లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ శ్రీరామ రక్ష బీజేపీ నిరంకుశ పాలనకు చరమగీతం ఈ రోజు నుంచే ప్రారంభించాలని ప్రజలని కోరడం జరుగుతుంది. ద్రవ్యోల్బణం, నిత్యావసర సరుకులు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ఇలా ఎన్నో రకాలుగా ధరలు పెంచుతూ పేద మధ్యతరగతి కుటుంబాలను చిన్న బిన్నం చేస్తున్న ఈ బీజేపీ ప్రభు త్వం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తెచ్చు కుందాం. ఇందిరమ్మ రాజ్యం మళ్లీ వస్తుంది అన్నారు, పేద విద్యా ర్థులు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని కోరుకుంటున్నామని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే పేద అనాథ విద్యార్థులను చదివిం చాలని కోరుతూ వారి నివాసానికి స్థలం ఇప్పించి ఇల్లు కట్టియాలని ప్రార్థించారు లక్ష్మి నరసింహ యాదవ్ పేద విద్యార్థులకు హామీ ఇస్తూ తప్పకుండా కేంద్రంలో 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే మీలాంటి విద్యా ర్థులను చదివించి ఉన్నత స్థాయి తీసుకొస్తం అని చెప్పారు.పేద విద్యా ర్థుల కోసం ఒక మంచి ప్రదేశంలో హాస్టల్ భవనాలు కట్టిస్తం అని హామీ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ హాబిబ్ ఖాన్, జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు నాగళింగం ,జిల్లా నాయకులు సాంబశివుడు, రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ బోయ నాగరాజు, ఓర్వకల్ మండల అధ్యక్షుడు వెంకట నాయుడు , ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి లోకనాత్,జలదుర్గం గ్రామ అధ్యక్షుడు నాగరాజు, ప్యాపిలి మండల యస్సి సెల్ అధ్యక్షుడు మల్లికార్జున , ప్యాపిలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, వెంకటేశ్వర్లు, మధు, సుంకన్న, శేఖర్, జయకష్ణ ,మధు , సురేష్ , సత్యనారాయణ , మరియు మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ ప్రతిభా పురస్కారాలలో టీజీ వెంకటేష్, టీజీ భరత్







కర్నూలు సిటీ, జూన్ 19, మనం న్యూస్ : నగరంలోని టెల్ మౌర్య ఇన్ పరిణయ ఫంక్షన్ హాల్‌లో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ అధ్యక్షులు టంగుటూరు రామకష్ణ, ఉపాధ్యక్షులు రాజశేఖర్ ,జిల్లా అధ్యక్షులు రాజగోపాల్, కోఆర్డినేటర్ ఇల్లూరు లక్ష్మయ్య ,వాసవి సత్రాల సముదాయం అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు,ఎస్.కే.మహేష్ మహిళా విభాగం ప్రతినిధులు జ్ఞానేస్వరమ్మ,రాజ్య లక్ష్మి,పద్మజా,ఉమా దేవితో పాటు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులను ఐక్యమత్యంగా ఉంచేందుకు వీలుగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభను ఏర్పాటు చేశామని వివరించారు. స్థాపించిన అనతి కాలంలోనే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయవంతంగా కొనసాగుతుందని వివరించారు. ఆర్యవైశ్యులందరినీ బలోపేతం చేయడంతో పాటు వారి గౌరవాన్ని పెంపొందించేలా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి సంబంధించి ఎన్నో సంస్థలు ఉన్నాయని, కానీ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని చెప్పారు. ఏ సంస్థకైనా మంచి కార్యవర్గం ఉంటే ఆ సమస్య చేపట్టే కార్యక్రమాలకు సహకారం అందించేందుకు దాతలు ముందుకు వస్తారని చెప్పారు. అన్ని సంస్థలలో లాగే దురదష్టవశాత్తు ఆర్యవైశ్య సామాజిక వర్గానికి సంబంధించిన కొన్ని సంస్థల్లో కార్యవర్గం సరిగా లేకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని చెప్పారు.సంస్థకు చెందిన ఆస్తులు అన్యాక్రాంతమైనప్పుడు వాటిని కాపాడేందుకు తన శక్తివంతులైన కషి చేస్తున్నానని వివరించారు. ఈ క్రమంలో కొన్ని సందర్భాల్లో ఫ్యాక్షన్ లీడర్లను సైతం నియంత్రించామని చెప్పారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆర్యవైశ్య సామాజిక వర్గం ప్రజలు ఉన్నారని అయితే భాషాపరంగా వారి వారి భాషలు మాట్లాడుతున్నారని అది గుర్తించాలని చెప్పారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న ఆర్యవైశ్యులు ఐకమత్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, ఇందుకు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ చొరవ చూస్తుందని వివరించారు. వచ్చే ఏడాది ప్రారంభంలో దుబాయిలో జరిగే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సమావేశాలకు మన దేశం నుండి అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా జనరల్ నాలెడ్జ్ ని పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు చుట్టూ ఉన్న పరిస్థితులపై అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. అందువచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్యవైశ్య విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని చెప్పారు. అనంతరం యువ యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్ మాట్లాడుతూ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ప్రతిభ ఉన్న ఆర్యవైశ్య విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం అభినందనీయమని చెప్పారు.

విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా జనరల్ నాలెడ్జ్‌ని పెంపొందించుకోవాలని కోరారు. రానున్న భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే అన్న విషయాన్ని గుర్తించి అందుకు తగిన విధంగా సిద్ధం కావాలని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో రాణించాలంటే విషయ పరిజ్ఞానాన్ని మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనంతరం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు టంగుటూరి రామకష్ణ, ఉపాధ్యక్షుడు రాజశేఖర్ ,కోఆర్డినేటర్ ఇల్లూరు లక్ష్మయ్య జిల్లా అధ్యక్షుడు, రాజగోపాల్ తదితరులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సామాజిక వర్గానికి సంబంధించి దేశవ్యాప్తంగా కొండంత అండగా ఉన్న రాజ్యసభ మాజీ సభ్యులు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ చైర్మన్ డిజి వెంకటేష్కు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ద్వారా ఆర్యవైశ్యులందరినీ ఏకం చేస్తున్నారని వివరించారు .కుల మతాలు రాజకీయాలకతీతంగా దశాబ్దాలుగా టీజీ వెంకటేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆయన చూపిన బాటలోనే తామంతా పయనిస్తున్నామని వివరించారు. అనంతరం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్ర ప్రదేశ్ నార్త్ విభాగం అధ్యక్షులుగా కోన శ్రీనివాసరావు జనరల్ సెక్రటరీగా నరసింహారావుతో కూడిన నూతన కార్యవర్గము ప్రమాణ స్వీకారం చేశారు. వీరందరినీ రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ,యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్ తదితరులు అభినందించారు.

# పేదల భవిష్యత్తు కోసమే విద్యకు పెద్దపీట





- చరిత్రలో విద్యకు రూ.60 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఉందా?
- 19వ వార్డులో జగనన్న విద్యా కానుక పంపిణీలో మేయర్
- పుట్టినరోజున వచ్చిన కానుకలను విద్యార్థులకు అందజేత

కర్నూలు సిటీ, జూన్ 19, మనం న్యూస్ : రాష్ట్రంలో పేదల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతోనే వారి పిల్లల చదువులకు వైయస్ జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని నగర మేయర్ బి.వై. రామయ్య ఉద్ఘాటించారు. సోమవారం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డు నాలుగవ తరగతి ఉద్యోగుల కాలనీలోని అంబేద్కర్ నగర్ నందు ఉన్న నగర పాలక ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ హాజరై విద్యా కానుకతో పాటు ఆయన పుట్టిన రోజు సందర్భంగా వచ్చిన పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు తదితర స్టేషనరీని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం లేక ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొన్న పేదలకు ఆరు పథకాల ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు నాంది పలికారన్నారు. అలాగే చదువుకి దూరమైన పిల్లలను కూడా ప్రోత్సహించి వారికి చదువు దగ్గరయ్యేలా చేశారన్నారు. గత ప్రభుత్వం విద్యా రంగానికి రూ.3,115 కోట్లు మాత్రమే కేటాయించగా, ప్రస్తుతం వైయస్ జగన్ సర్కారు రూ.60,329.42 కోట్లు కేటాయించిందన్నారు. ఈ స్థాయిలో ఖర్చు చేసిన ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో ఉంటే చెప్పాలని టిడిపి నేతలకు సవాల్ విసిరారు.

### గురువును మించిన దైవం లేదు :

గత, ప్రస్తుత ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాలను ఉపాధ్యాయులు గమనించాలని కోరారు. గత ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. గత నాలుగేళ్లలో విద్యా రంగంలో సమూల ప్రక్షాళన జరిగిందన్నారు. కనుక ఈ మార్పులను దష్టిలో ఉంచుకుని పేద విద్యార్థులను తీర్చిదిద్దితే వారంతా ఉపాధ్యాయులను మించిన దైవం లేదనేది గుర్తించుకుంటారని తెలిపారు.

### ఉపయోగపడే వస్తువులతో కలవాలి :


ఆర్థిక స్థోమత ఉన్న ప్రజలు ఎవరినైనా ప్రముఖులను కలిసేటప్పుడు బోకేలు, దండలు, శాలువాలతో కాకుండా ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు వంటి స్టేషనరీలతో కలవాలని కోరారు. తద్వారా పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. తన పుట్టినరోజున వచ్చిన స్టేషనరీని ఇలా పేద విద్యార్థులకు ఉపయోగపడటం చాలా సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, నాయకులు కనికే శివరాం, సామన్న, వెంకటస్వామి వెంకటరమణ, లక్ష్మిపతి, తిరుపాలు, శ్రీను, చిన్న, గోవర్ధన్, ప్రసాద్, సతీష్, సంతోష్, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ఆదోని, జూన్ 19, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకుడు, ప్రియతమ నాయకుడు భారతదేశానికి కాబోయే ప్రధాని, రాహుల్ గాంధీ, జన్మదిన వేడుకలు స్థానిక ఆదోని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. తరువాత ఆదోని నియోజకవర్గ ఇన్చార్జ్ బోయ నీలకంఠప్ప, మాట్లాడుతూ వచ్చే సంవత్సరానికి రాహుల్ గాంధీ, జన్మదినం ప్రధాని స్థాయిలో జరుగుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. దేశ యువత రాహుల్ గాంధీ వైపు చూస్తున్నారన్నారు. అనంతరం పట్టణ కార్యనిర్వహణ అధ్యక్షులు దిలీప్ దోక మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారతదేశ సమగ్రత కోసం, సమైక్యత కోసం, మత సామరస్యతకై ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన, భారత్ జోడో యాత్ర, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దాదాపు 4000 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి అందరు సమానంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజల యొక్క కష్ట సుఖలను దగ్గరగా చుసి వారికి నేనున్నా అనే ధైర్యాన్ని కల్పించిన యాత్రగా మిగిలిందన్నారు. అలాంటి ప్రజాసేవ తత్వం కలిగిన నాయకుడు రాహుల్ గాంధీ ఒక్కడే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతి రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెటీ వీరేష్, మద్దిలేటి, మణిక్యరాజు, వై. సుంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ప్యాలెస్‌ను దారంతో చిత్రీకరణ




కుప్పం, జూన్ 19, మనం న్యూస్ : కుప్పం కళాకారుడు పురుషోత్తం (పూరీ ఆర్ట్స్) కుప్పం చారిత్రాత్మక కట్టడం కుప్పం ప్యాలెస్ బొమ్మను దారంతో చిత్రీకరించారు. ఈ చిత్రం చాలా బాగా చిత్రీకరించారు అని పలువురు అభినందించారు ఇప్పుడు ఈ వీడియో సోషల్ మద్యమాలలో వైరల్‌గా మారింది.

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- జగనన్నకు చెబుదాం - స్పందన ఫిర్యాదుల సమస్యలను జవాబుదారీ తనంతో పరిష్కరించండి
- అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో సమస్యలను పరిష్కరించండి
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్




నంద్యాల, జూన్ 19, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 23న ''జగనన్న సురక్ష'' యాప్ ను ప్రారంభించనున్నారని... ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లాధికారులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈ నెల 23న ''జగనన్న సురక్ష'' యాప్ ను ప్రారంభించిన అనంతరం ఈ నెల 24 నుండి వాలంటీర్ లు ఇంటింటికి వెళ్లి... అమలవుతున్న పథకాలకు సంబంధించి పౌరులతో చర్చించి సమస్యలను గుర్తించి వాటిని నమోదు చేసుకొని, సదరు వివరాలను సంబంధిత డిజిటల్ అసిస్టెంట్లకు ఇవ్వాలన్నారు. ఇందుకు సంబంధించి నంద్యాల నియోజకవర్గానికి డిఆర్డిఎ పిడిని, డోన్‌కు ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ, నందికొట్కూరుకు భూగర్భ జలశాఖ డిడి, బనగానపల్లెకు పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్, ఆళ్లగడ్డకు నంద్యాల ఆర్డీవో, ఆత్మకూరుకు పట్టు పరిశ్రమ శాఖ డిడి, పాణ్యం నియోజకవర్గానికి మార్క్ఫెడ్ జనరల్ మేనేజర్ లు నోడల్ అధికారులు వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును నాణ్యతతో వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రతి సమస్యను పారదర్శకంగా అర్జీదారులు సంతప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు

1)నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామ వాస్తవ్యులు మల్లీశ్వరి, లక్ష్మీదేవిలు అదే గ్రామానికి చెందిన లక్ష్మినారాయణ భూమిని వేలం పేపర్ ప్రకటన ద్వారా 343/1 సర్వే నంబర్ లో 6 ఎకరాల 18 సెంట్ల పొలాలను మల్లీశ్వరి, లక్ష్మీదేవిలు 3 ఎకరాల 9 సెంట్ల చొప్పున కొనుగోలు చేశామని సదరు భూములను తమ పేర్ల మీద రెవెన్యూ రికార్డులలో నమోదు చేయవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2) నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం కాపురస్తురాలు డి.విజయ కుమారి భర్త లేట్ దొరస్వామి 2022లో అనారోగ్యంతో చనిపోయారని...తన భర్తకు సిరివెళ్ల మండలం కొమ్మినేనిపల్లె గ్రామంలో 5.40 ఎకరాల పొలం, పక్కా ఇళ్లు, గోవిందపల్లె మెట్ట గ్రామ సమీపాన 10 సెంట్ల ఇంటి స్థలం ఇతరత్రా ఉన్నాయని, న్యాయ పరంగా నాకు రావాల్సిన నా భర్త ఆస్తిని నా భర్త కుటుంబ సభ్యులు నాకు ఇవ్వకుండా నన్ను తీవ్ర వేదనకు గురి చేస్తున్నారని... అలాగే మా పొలం సాగుచేస్తున్న వ్యక్తి సైతం గుత్త ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని... నా సమస్య ను పరిష్కరించి నా భర్త ఆస్తిని నా పేరు మీదకు వచ్చేలా చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 3)బండి ఆత్మకూరు మండల వాస్తవ్యుడు బి.మహమ్మద్ అలీకి గ్రామంలోని శ్రీ జనార్ధన స్వామి గుడి ఎదురుగా రేకుల గది వున్నదని, సచివాలయం-1 నూతన భవనం నిర్మాణం కోసం నాయొక్క రేకుల గది ఉత్తర భాగాన ఉన్న గోడ పారను తొలగించారని, ఇందుకు సంబంధించి ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని, దయతో నాకు నష్ట పరిహారం చెల్లిచాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 244 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, జిల్లాస్థాయి ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ గాయం చూశారా?.. దానికి ఫైన్ వేయడం దారుణం..

## ఐసీసీపై ఆసీస్ లెజెండ్ ఆగ్రహం!



క్రికెట్ ప్రపంచంలో చాలా పాత వైరం ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లండ్. ఈ రెండు జట్ల మధ్య జరిగే యాషెస్ సిరీస్కు చాలా హైప్ ఉంది. అలాంటి సిరీస్ తొలి టెస్టులో ఇంగ్లండ్ వెటరన్ ఆల్రౌండర్ మొయీన్ అలీపై ఐసీసీ కన్నెర్ర చేసింది.అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. గతంలో టీమిండియా స్పిన్నర్ రవీంద్ర జడేజాకు కూడా ఇలాగే ఐసీసీ ఫైన్ వేసింది.ఈ సిరీస్ కోసం రిటైర్మెంట్ వెనక్కు తీసుకున్న మొయీన్ అలీ.. చక్కగా బౌలింగ్ చేసి రెండు వికెట్లు తీసుకున్నాడు. కానీ అన్ని ఓవర్లు వేసే అలవాటు తప్పడంతో అతను స్పిన్ చేసే వేలు బాగా దెబ్బతిన్నది. దీంతో రెండో రోజు ఆటలో తన వేలికి నొప్పి పుట్టకుండా స్ప్రే కొట్టుకున్నాడు. దీంతో అది ఐసీసీ నిబంధనల్లో లెవెల్ వన్ తప్పుగా భావించిన అంపైర్లు.. అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం ఫైన్ వేశారు. దీనిపై ఐసీసీ ఒక ప్రకటన కూడా విడుదల చేసింది. 'ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఫర్ ప్లేయర్స్ అండ్ ప్లేయర్ సపోర్ట్ పర్సనల్ నిబంధనల్లో ఆర్టికల్ 2.20ని మొయీన్ అలీ ఉల్లంఘించాడు. దీన్ని అతను ఒప్పుకున్నాడు. ఆట స్ఫూర్తికి విరుద్ధంగా అతని ప్రవర్తన ఉంది' అని ఐసీసీ పేర్కొంది. అయితే ఇలా అతనికి ఫైన్ వేయడం కరెక్ట్ కాదని ఆసీస్ దిగ్గజ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ అన్నాడు. అలీ కావాలంటే డ్రెస్సింగ్ రూంకు వెళ్లి స్ప్రే కొట్టుకొని రావొ చ్చని, అతనేం కావాలని క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఏమీ చెయ్యలేదని హాగ్ అన్నాడు. 'మొయీన్ అలీ తన వేలి గాయం మరింత పెరగ కుండా ఉండటం కోసం స్ప్రే చేసుకున్నాడు. అతను కావాలంటే ఈ స్ప్రేను దాచిపెట్టి కూడా ఉండొచ్చు. కానీ ధైర్యంగా అందరి ముందే ఈ పని చేశాడు. అతని వేలు చూస్తే అంతకుమించి వేరే మార్గం లేదని తెలుస్తోంది. అలాంటప్పుడు ఇలా 25 శాతం ఫైన్ వేయడం సరికాదు' అని హాగ్ ట్వీట్ చేశాడు.


# సాక్షి మాలిక్.. కాంగ్రెస్ తోలు బొమ్మ! బీజేపీ ఎంపీ ఫైర్

న్యూఢిల్లీ: భారత స్టార్ రెజ్లర్, ఒలింపిక్ పతాక విజేత సాక్షి మాల్ప్ మాజీ రెజ్లర్, బీజేపీ ఎంపీ బబితా ఫోగాట్ మండిపడ్డారు. సాక్షిమాలిక్.. కాంగ్రెస్ పార్టీ తోలు బొమ్మని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ చెప్పినట్లు సాక్షి మాలిక్ చేస్తుందని ఆరోపించారు. మరోవైపు రెజ్లర్ల ఉద్యమాన్ని బబితా ఫోగాట్ తన స్వార్థానికి వాడుకునే ప్రయత్నం చేసిందని సాక్షి మాలిక్ ఆరోపించింది. తన భర్తతో కలిసి ఓ వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసేందుకు ఇద్దరు బీజేపీ నేతలు బబితా ఫొగట్, తీర్థ్ రాణానే అనుమతి ఇప్పించారని ఓ లేఖను కూడా చూపించారు. ఈ వీడియోపై బబితా ఫోగాట్ ఘాటుగా స్పందించింది. 'సాక్షి మాలిక్, సత్యవర్ష వీడియో నన్ను బాధించింది. అదే సమయంలో నవ్వొచ్చింది. వాస్తవానికి వారు చూపుతున్న అనుమతి లేఖలో నా పేరు కానీ, సంతకం కానీ లేవు. నిరసనకారులు ప్రధాని లేదా హోం మంత్రిని కలిసి కలవమని వాళ్లకు చెప్పినా వినలేదు. అనుమతి తీసుకుకోండా కాంగ్రెస్ నేతలు ప్రియాంక గాంధీ, దీపేందర్ హుడాల దగ్గరికి వెళ్లారు. ఇప్పుడిప్పుడే ప్రజలకు మీ అసలు రూపం తెలుస్తోంది. నూతన పార్లమెంట్ ఆరంభం రోజున మీ హడావిడి, గంగా నదిలో పతకాలు విసిరేస్తామని చెప్పడం చూస్తుంటే కాంగ్రెస్ నాయకుల చేతిలో కీలుబొమ్మలుగా మారినట్టు అర్థమవుతోంది'అని బబితా ఫోగాట్ ఘాటుగా వ్యాఖ్యానించింది. అయితే దీనికి కౌంటర్గా సాక్షి మాలిక్ కూడా స్పందించింది. 'సహచరులంతా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మీరు ప్రభుత్వ ఒడిలో సేద తీరుతున్నారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవకుండా మీ సొంత లాభం చూసుకుంటూ ఇలా హేళన చేయడం సరికాదు'అని ట్విటర్ వేదికగా మండిపడింది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ను అరెస్ట్ చేయాలంటూ రెజ్లర్లు గత 6 నెలలకు దేశరాజధాని ఢిల్లీలో ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్తో చర్చలు జరిపిన రెజ్లర్లు నిష్పాక్షికమైన విచారణ చేపడుతామని హామీ ఇవ్వడంతో తమ నిరసనలకు బ్రేక్ ఇచ్చారు. బ్రిజ్భూషణ్ సింగ్పై చార్జిషీట్ దాఖలయ్యాక.. మహిళా రెజ్లర్లు సాక్షి మాలిక్, బబితా ఫోగాట్ మాటల యుద్ధానికి తెర లేపడం అందర్నీ విస్మయానికి గురి చేస్తోంది. మరోవైపు బబితా ఫోగాట్ సోదరి వినేశ్ ఫోగాట్ మాత్రం ట్విటర్ వేదికగా న్యాయం కావాలని కోరుతుండటం గమనార్హం.





మనం సినిమా



## మరోసారి రిపీట్ కానున్న 'ధమాకా' జోడీ?

మాస్ మహారాజా రవితేజ హీరోగా ప్రస్తుతం టైగర్ నాగేశ్వర రావు మూవీ తెరకెక్కుతోంది. కొత్త దర్శకుడు వంశీ తెరకెక్కిస్తున్న ఈ మూవీ అక్టోబర్ లో విడుదల కానుంది. దీనితో పాటు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో మరొక మూవీ ఈగిల్ కూడా చేయడానికి సిద్ధం అయ్యారు రవితేజ. ఈ మూవీ రానున్న 2024 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. అయితే వీటితో పాటు గతంలో తనతో డాన్ శ్రీను, బలుపు, క్రాక్ వంటి సక్సెస్ఫుల్ సినిమాలు తీసి మంచి హిట్స్ అందించిన గోపీచంద్ మలినేని తో రవితేజ మరొక మూవీ చేయడానికి సిద్ధం అయినట్లు తెలుస్తోంది.ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ వారు గ్రాండ్ లెవెల్లో నిర్మించనుండగా ఇందులో మరొక్కసారి రవితేజ కి జోడీగా శ్రీలీల నటించనున్నారట. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ వేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ యొక్క అనౌన్స్ మెంట్ త్వరలో రానున్నట్లు తెలుస్తోంది. కాగా గతంలో రవితేజ, శ్రీలీల కలిసి నటించిన ధమాకా మూవీ సూపర్ హిట్ కొట్టడంతో ఈ జోడీ మరొకసారి చేయనున్న ఈ సరికొత్త మూవీ పై అందరిలో మంచి క్రేజ్ ఉంది.

## హాట్‌నెస్‌తో రాశిఖన్నా రచ్చ

బబ్లీ బ్యూటీ రాశి ఖన్నా తన క్లీవేజ్ అందాలతో విందు చేస్తూ.. సోషల్ మీడియాలో రెచ్చిపోతూ రచ్చ రచ్చ చేస్తోంది. తాజాగా రాశి ఖన్నా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన హాట్ ఫోటోస్‌కు భారీగా రెస్పాన్స్ వస్తోంది. 32 సంవత్సరాల వయసులో కూడా పదహారేళ్ల పడుచు పిల్ల వయ్యారాలతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టింది రాశి ఖన్నా. తన గ్లామర్ తో సోషల్ మీడియాని ఒక ఊపు ఊపి వదిలిపెట్టాలని అందాల యుద్ధమే చేసింది రాశి. ఫొటోల్లో బ్లాక్ కలర్ హాట్ డ్రెస్‌లో రాశి ఖన్నా ఇచ్చిన ఫోజులు అదిరి పోయాయి. దీంతో నెటిజన్లు రాశి ఖన్నా అందం పై క్రేజీ కామెం ట్స్ చేస్తు న్నారు. రాశి ఖన్నాలో ఆ లేత సొగసుల గుమగుమలు ఏమాత్రం తగ్గలేదు అని, ఫిట్ నెస్ కూడా గట్టిగా మెయింటెన్ చేస్తోందని.. రాశి ఖన్నా క్లీవేజే కాదు, ఆమె పిజిక్ కూడా పర్ఫెక్ట్ గా ఉందని పోస్ట్ లు పెడు తున్నారు. మొత్తమ్మీద తన క్లీవేజ్ అందాలతో రాశి ఖన్నా మెస్మొరైజ్ చేసింది.



# సలార్ టీజర్‌పై ఇంట్రెస్టింగ్ అప్‌డేట్




పాన్ ఇండియా స్టార్ హీరో, రెబల్ స్టార్ ప్రభాస్ రాముడు గా, డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వం లో తెరకెక్కిన ఆదిపురుష్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లను రాబడుతోంది. కృతి సనన్ సీత పాత్రలో నటించగా, సైఫ్ అలీఖాన్ రావణాసురుడు పాత్రలో నటించారు. ఈ చిత్రం ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు సలార్ టీజర్ విడుదల కోసం ప్రభాస్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శృతి హాసన్ కథా నాయికగా నటిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా టీజర్ జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది. త్వరలో దీనికి సంబందించిన అధికారిక ప్రకటన వెలువడనుంది.పృథ్వీరాజ్ సుకుమారన్, జగపతి బాబు, ఈశ్వరీ రావు, శ్రీయా రెడ్డి, శరణ్ శక్తి తదితరులు ఈ బిగ్గీలో ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. హోంబలే ఫిలింస్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న సలార్ చిత్రానికి రవి బస్రూర్ సంగీత దర్శకుడు గా వ్యవహరిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ డ్రామా సెప్టెంబర్ 28, 2023న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.